జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



కృష్ణ | సోమవారం 23 మార్చి 2026 | సంపుటి : 01 | సంచిక : 59 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




# మోదీ రికార్డు

*తన రాజకీయ జీవితంలో ప్రధాని మోదీ మరో అరుదైన మైలురాయిని చేరుకున్నారు. 8,931 రోజుల పాటు (గుజరాత్ సీఎం పదవీకాలం సహా) ఎలాంటి విరామం లేకుండా దేశంలో సుదీర్ఘకాలం ప్రభుత్వ అధిపతిగా పనిచేసిన వ్యక్తిగా నిలిచారు. ఇప్పటి వరకు సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న ఈ రికార్డును మోదీ అధిగమించారు. చామ్లింగ్ సిక్కిం ప్రభుత్వ అధిపతి (ముఖ్యమంత్రి)గా 8,930 రోజులు పనిచేశారు. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మోదీ 2014లో ప్రధానమంత్రి అయ్యే వరకు ఆ పదవిలో ఉన్నారు. అప్పటినుంచి నేటి వరకు ప్రధానిగా కొనసాగుతున్నారు.*

- మోదీ సరికొత్త రికార్డు..
- ప్రభుత్వాధినేతగా 8,931 రోజులు పూర్తి
- అటు సీఎంగా, ఇటు ప్రధానిగా మోదీ ఈ ఘనత దక్కించుకున్నాడు.
- 24 ఏళ్లకు పైగా రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వాధినేతగా, అది కూడా మధ్యలో ఎలాంటి విరామం లేకుండా కొనసాగి మోదీ రికార్డు నెలకొల్పాడు
- ప్రధాని మోదీ తొలిసారిగా 2001లో గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు

మిత్తల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రాభివృద్ధికి

# గేమ్ ఛేంజర్



- ఉక్కు కర్మాగారం రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు
- మొత్తం 5,465 ఎకరాల్లో రెండు దశల్లో ప్రాజెక్టు సాకారం
- స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని వివరణ



మమత కంచుకోట..


## ఒకప్పుడు కాంగ్రెస్‌దే హవా!

- ఈ క్రమంలోనే భవానీపూర్ నియోజకవర్గం అందరి దృష్టి ఆకర్షిస్తోంది
- స్వాతంత్ర్యం అనంతరం దశాబ్దాలపాటు ఇక్కడ హస్తం పార్టీ నేతలదే పైచేయి.
- బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి సిద్ధార్థ శంకర్ రే.. భవానీపూర్ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి గెలుపొందారు.

భవిష్యత్తులో హైదరాబాద్ ప్లస్ నగరంగా

# అమరావతి

- ఏఐ, క్వాంటం వ్యాలీపై ఫోకస్: సీఎం చంద్రబాబు
- ద ఫ్యూచర్ ఆఫ్ ఎవ్రీతింగ్ అనే అంశంపై ప్రసంగించిన సీఎం
- విభజన కంటే దారుణంగా వైసిపి హయాంలో రాష్ట్ర పరిస్థితి
- ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో వివిధ అంశాలపై మాట్లాడిన సీఎం చంద్రబాబు



**అమరావతి**

అమరావతి భవిష్యత్తులో హైదరాబాద్ ప్లస్ నగరంగా అభివృద్ధి చెందుతుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. టెక్నాలజీని అనుసంధానించి అమరావతిని స్మార్ట్, బ్లూ, గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో జరిగిన 'సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026, ట్రాన్స్‌ఫార్మింగ్ ఏఐ' సదస్సులో చంద్రబాబు పాల్గొన్నారు. సదస్సులో 'ది ఫ్యూచర్ ఆఫ్ ఎవ్రీతింగ్' అనే అంశంపై సీఎం తన అభిప్రాయాలను వెల్లడించారు. సమ్మిట్‌లో భాగంగా ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దటంలో చంద్రబాబు విజన్‌ను ప్రెజెంట్ చేశారు. అలాగే సమ్మిట్‌లో హైదరాబాద్‌ను హైటెక్ సిటీగా మలిచిన తీరుపై వీడియో - మిగతా3లో

## ఓటర్లకు ఆ సౌకర్యాలు ఉండాలి

- అసెంబ్లీ ఎన్నికల వేళ ఈసీ కీలక ప్రకటన
- ఓటర్లకు కనీస సౌకర్యాలు కల్పించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు
- ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల
- అవగాహన కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఒకే రకమైన నాలుగు ఓటరు సౌకర్యాల పోస్టర్లను ప్రదర్శించాలి



## జైళ్లలో రద్దీపై సుప్రీంకోర్టు ఆందోళన

- రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాలు
- జైళ్లలో రద్దీ ఎక్కువగా ఉండటంపై సుప్రీం కోర్టు ఆందోళన
- జైళ్లలో రద్దీ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై నివేదిక ఇవ్వాలన్న సుప్రీంకోర్టు
- అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు

# అమరావతి పనుల స్పీడుకు బ్రేక్

- కీలక దశలో అయోమయం
- 20 నెలల్లో ముగ్గురు సిఆర్డిఎ కమిషనర్ల బదిలీ
- అమరావతి నిర్మాణ పనులపై తీవ్ర ప్రభావం

**అమరావతి**

రాజధాని అమరావతి నిర్మాణ పనుల స్పీడుకు కొంత బ్రేక్ పడే అవకాశం ఉంది. పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిత్యం చెబుతున్నా ఆయన స్పీడును అధికారులు అందుకోలేక పోతున్నారు. దీంతో తప్పని పరిస్థితుల్లో సిఆర్డిఎ కమిషనర్లను బదిలీ చేయాల్సి వస్తోందని ప్రభుత్వ పెద్దలు చెబుతున్న మాట. కీలకదశలో ఉన్న సమయంలో సిఆర్డిఎ కమిషనర్ల మార్పు చర్చనీయాంశంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏ విభాగంలోనూ జరగనన్ని మార్పులు సీఆర్డీఏలో చేశారు. అత్యంత కీలకమైన రాజధాని విషయంలో ఇలా వరుసగా మార్చుకుంటూపోతే అభివృద్ధిపై ప్రభావం పడుతుందనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. కొత్తగా వచ్చే అధికారి అర్థం చేసుకొని పూర్తిస్థాయిలో పనిలో దిగేందుకు కొంత సమయం - మిగతా3లో





## ట్రంప్ నుంచి గ్రీన్‌లాండ్‌ను కాపాడుతాం

- ఈయూ పిలవగానే వెళ్లడానికి మేం రెడీ : ఇరాన్
- ఈయూ పిలిస్తే, గ్రీన్‌లాండ్‌ను కాపాడేందుకు వెళ్తాం
- గ్రీన్‌లాండ్‌ను కాపాడుకోలేని పరిస్థితి వస్తే, మమ్మల్ని పిలవండి
- డియాగో గార్సియాపై మిస్సైల్ ఎటాక్‌తో మాకు సంబంధం లేదు
- ఇరాన్ సైన్యం కీలక ప్రకటన

# మిత్తల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రాభివృద్ధికి గేమ్ ఛేంజర్

ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రాభివృద్ధికి గేమ్ ఛేంజర్ అని ప్రజాప్రతినిధులు తెలిపారు. ఉక్కు కర్మాగారం రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేశ్ అన్నారు. మొత్తం 5,465 ఎకరాల్లో రెండు దశల్లో సాకారం కానున్న ఈ ప్రాజెక్టుతో అనకాపల్లి జిల్లా రూపురేఖలే మారిపోతాయని తెలిపారు. అదే విధంగా రేపు రాజయ్యపేటలో జరిగే స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఈ సందర్భంగా మంత్రులు వివరించారు. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ ఆర్సెలార్ మిట్టల్ ఉత్తరాంధ్రకు వచ్చిందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు స్పష్టం చేశారు.

**ఉత్తరాంధ్రకు మరో మణిహారం**

ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించేలా సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయబోతున్నారని తెలిపారు. మొత్తం 1.05 లక్షల కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్టు ఉత్తరాంధ్రకు మరో మణిహారంగా నిలవబోతోందని 2029 కల్లా పూర్తి కానుందని వివరించారు. జూన్?లో భోగాపురం ఎయిర్ పోర్టు నుంచి సర్వీసులు ప్రారంభం అవుతాయని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని 20 నెలల్లో చంద్రబాబు చేసి చూపించారని ఎంపీ కలిశెట్టి తెలిపారు. గత వైఎస్సార్సీపీ పాలనలో ఐదేళ్లల్లో ఉత్తరాంధ్రను నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. ఉత్తరాంధ్ర ద్రోహిగా జగన్ నిలిచిపోయాడని దుయ్యబట్టారు. జగన్ కన్నతల్లిపైనే సొంత పత్రికలో తప్పుగా మాట్లాడించి వార్తలు రాస్తున్నారని మండిపడ్డారు. సమాజం పట్ల, తల్లి, చెల్లి పట్ల కనికరం లేనివాడు నాయకుడిగా ఎలా రాణిస్తాడని నిలదీశారు.

రాష్ట్ర ఆడబిడ్డకు అన్యాయం జరిగితే అండగా నిలిచే బాధ్యత తెలుగుదేశం పార్టీదిని ఎంపీ కలిశెట్టి పేర్కొన్నారు. విజయమ్మ అయినా మరే ఇతర మహిళ అయినా న్యాయం కావాలంటే అండగా నిలబడతామని తేల్చి చెప్పారు. స్వామివారి లడ్డూను అపవిత్రం చేసి జగన్ మహాపాపం చేశాడని ఆరోపించారు.



జగన్ లాంటివాడు సమాజానికి ప్రమాదమని, సంఘ బహిష్కరణ చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ కలిశెట్టి వ్యాఖ్యానించారు.

"ఉత్తరాంధ్ర అభివృద్ధిని 20 నెలల్లో చంద్రబాబు చేసి చూపించారు. గత వైఎస్సార్సీపీ పాలనలో ఐదేళ్లల్లో ఉత్తరాంధ్రను నిర్లక్ష్యం చేశారు. ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రాభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా భవిష్యత్తులో నిలవబోతుంది"

"దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ ఆర్సెలార్ మిట్టల్ ఉత్తరాంధ్రకు వచ్చింది. ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించేలా సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయబోతున్నారు. దాదాపు రూ. 1.5 లక్షల కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్టు ఉత్తరాంధ్రకు మరో మణిహారంగా నిలవబోతోంది. 2029వ సంవత్సరానికి ఈ ప్రాజెక్టు పూర్తి కానుంది"

**యువతకు ఉద్యోగావకాశాలు**

దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను సీఎం చంద్రబాబు అనకాపల్లి జిల్లాలో రేపు ప్రారంభిస్తారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. సుమారు లక్షా 35 వేల 964 కోట్ల వ్యయంతో నిర్మాణం కానున్న ఈ స్టీల్ ప్లాంట్ దేశంలోనే అతిపెద్దదిగా నిలుస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా లక్ష మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఉత్తరాంధ్ర అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. విశాఖ త్వరలోనే వాణిజ్య నగరంగా మారుతుందని పెట్టుబడులు, పరిశ్రమలు భారీగా తరలివస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతో సహా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ముఖ్య అతిథులుగా హాజరుకానునుండటం విశేషం.

# రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు

## 22-ఏ నిషేధిత జాబితా నుంచి ఏపీఐఐసీ భూములు తొలగింపు

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి బూస్టింగ్ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంది. పరిశ్రమల ఏర్పాటు కోసం ఏపీఐఐసీ ద్వారా భూముల కేటాయింపుల్లో అడ్డంకిగా మారిన కీలక అంశాన్ని ప్రభుత్వం తొలగించింది. 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న ఏపీఐఐసీ భూములను ఆ జాబితా నుంచి తొలగింపునకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రజలకు పరిహారం చెల్లించిన అనంతరం ఏపీఐఐసీ చేతిలో ప్రభుత్వ భూములు, డీకెటీ భూములును నిషేధిత జాబితా నుంచి తొలగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఎలాంటి అభ్యంతరాలు లేని 70 వేల ఎకరాల ఏపీఐఐసీ భూములను 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించడానికి అనుమతించింది.

రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఏపీఐఐసీ స్వాధీనంలో ఉన్న మొత్తం 51,603.46 ఎకరాల భూముల మ్యుటేషన్‌కు ప్రభుత్వం అనుమతించింది. వీటిలో 32,723ఎకరాల ప్రభుత్వ భూములు, 12 వేల 99 ఎకరాల డీకెటీ భూములు, 6,780 ఎకరాల పట్టా భూములు ఉండగా వీటి మ్యుటేషన్?కు అనుమతించారు. రెవెన్యూ రికార్డులు, లేదా వెబ్‌ల్యాండ్‌లో ఏపీఐఐసీ పేరు మీద భూములను మార్చాలని ఆదేశించారు. తదుపరి చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. సబ్ రిజిస్ట్రార్?ల ద్వారా నిషేధిత జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

**నిషేధిత ఆస్తుల జాబితా**

పారిశ్రామిక అవసరాల కోసం ఏపీఐఐసీ కేటాయించిన 70 వేల ఎకరాల భూములు రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22-ఏ కింద 'నిషేధిత ఆస్తుల జాబితా'లో ఉన్నాయి. వీటివల్ల ఈ భూముల్లో పరిశ్రమలు స్థాపిస్తున్న వారు వారి ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందలేకపోతున్నారు. అలాగే, అధికారికంగా భూ కొనుగోలు లేదా లీజు ఒప్పందాలు చేసుకోవడానికి వీలు పడకపోవడంతో పాటు, పరిశ్రమల నిర్మాణం పూర్తయ్యాక కూడా యాజమాన్య హక్కులపై అనిశ్చితి నెలకొంటోంది. ఈ సాంకేతిక ఇబ్బందుల వల్ల రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం బాగా ఆలస్యమై, పెట్టుబడులు రావడం, స్థానికులకు ఉద్యోగాలు దొరకడం కష్టంగా మారింది. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకుగాను ఏపీఐఐసీ భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించాలని ఇటీవల రాష్ట్ర మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకుంది. అందుభాగంగా రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంతో పారిశ్రామికవేత్తలకు లైన్ క్లియర్ అవ్వడమే కాకుండా, బ్యాంకుల్లో లోన్లు తెచ్చుకుని ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడానికి వీలవుతుంది.

**లక్షన్నర ఎకరాలకు మోక్షం!**

మరోవైపు దేవుడి భూముల్లో 1.5 లక్షల ఎకరాల పేదల ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తొలిగించే ప్రక్రియను త్వరలోనే ప్రభుత్వం చేపట్టనుంది. ఈ మేరకు కసరత్తు చేస్తోంది. 2011లో దేవాదాయ శాఖకు చెందిన భూములను నిషేధిత జాబితాలో చేర్చే కార్యక్రమంలో ఇతరులకు చెందిన భూములను కూడా ఇందులోకి చేర్చారు. దీంతో యాజమానులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆ భూముల తమవంటూ సంబంధిత పత్రాలతో ఎంతోమంది భూ యజమానులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. వాటికి ఎన్?వోసీ (నిరభ్యంతర ధ్రువపత్రం) జారీ చేసేందుకు అధికారులు అలసత్వం వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ అంశంపై ఆరా తీయగా 1.5 లక్షల ఎకరాలకు పైనే ఉన్నాయని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. అయితే రాష్ట్రంలో దేవాదాయ శాఖ పరిధిలోని మఠాలు, దేవాలయాల, ఇతర సంస్థలు ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ కలిపి మొత్తంగా 27,748 ఉన్నాయి. ఈ సంస్థలకు వ్యవసాయ భూమి, గుట్టలు, కొండలు తదితరాలతో కలిపి 4.67 లక్షల ఎకరాల భూమిని కలిగి ఉన్నాయి. ఇందులో వ్యవసాయేతర భూముల విషయానికి వస్తే 9.05 లక్షల చదరపు గజాలు ఉందని నిర్ధారించారు.

# 'అద్దంకి'లో శరవేగంగా అభివృద్ధి పనులు - స్థానికుల హర్షం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. అన్ని జిల్లాలా సమగ్రఅభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులోభాగంగా ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గంలో అభివృద్ధి పనులలో వేగం పుంజుకుంది. తారు, సిమెంటు రోడ్లు, డ్రైన్ల కాలువలు, సామాజిక భవనాలు, జలజీవన్ పనులు చురుకుగా సాగుతున్నాయి. ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి నియోజకవర్గంలో బీటీ రోడ్లకు సుమారు 20 కోట్ల రూపాయలు, సింమెంట్ రోడ్లు, సైడ్ కాలువలకు సుమారు రూ.20 కోట్లు, సామాజిక భవనాలు తదితరాలకు రూ.15 కోట్లు ఖర్చు పెట్టారు. నియోజకవర్గంలో అభివృద్దే లక్ష్యంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ పనిచేస్తున్నారని స్థానిక ప్రజలు చెబుతున్నారు.

అద్దంకి మండలంలోని శ్రీరామ్ నగర్ నుంచి పార్వతిపురం వరకు బీటీ రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కోటికలపూడి నుంచి తిమ్మారెడ్డి పాలెం వరకు బీటీ రోడ్డు పనులు పూర్తయ్యాయి. అలాగే నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని అంతర్గత రోడ్లు, ప్రధాన రహదారుల నుంచి గ్రామాలకు వెళ్లే రోడ్డు పనులు త్వరగతిన పూర్తి చేస్తున్నారు. ఈ అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుంది.

చురుకుగా అభివృద్ధి పనులు

అద్దంకి మండలం శాంతినగర్ (నామ్ రహదారి) నుంచి మైలవరం వరకు 10 కి.మీ బీటీ రోడ్డుకు రూ.5 కోట్లు, శ్రీరామ్ నగర్ నుంచి పార్వతీపురం 3.2 కి.మీ బీటీ రోడ్డుకు రూ.1.50 లక్షలు, కోటికలపూడి నుంచి తిమ్మారెడ్డి పాలెం



వరకు 2.9 కి.మీ రోడ్డుకు రూ.1.50 లక్షలు, తిమ్మాయపాలెం నుంచి రామాయపాలెం వరకు 1.2 కి.మీ బీటీ రోడ్డుకు రూ.80 లక్షలు, బల్లికురవ మండలం వైదన నుంచి చెన్నుపల్లి వరకు 7 కి.మీ రోడ్డుకు రూ.3.75 లక్షలు, కొప్పెరప్పాడు నామ్ రహదారి నుంచి వెలమవారిపాలెం వరకు 9 కి.మీ రోడ్డుకు రూ.4.75 లక్షలు ఖర్చు చేశారు.

అభివృద్ధి పనులకు కోట్ల రుపాయలు

అదేవిధంగా కొరిశపాడు మండలం తిమ్మనపాలెం నుంచి యర్రబాలెం వరకు 2.6 కి.మీ బీటీ రోడ్డుకు రూ.1.20 లక్షలు, మేదరమెట్ల నుంచి తమ్మవరం వరకు 3 కి.మీ రోడ్డుకు రూ.1.44 లక్షలు, కుర్రవాణిపాలెం నుంచి కె.తక్కెళ్లపాడు 1 కి.మీ రోడ్డుకు రూ.0.40 లక్షలు ఖర్చు చేశారు. మిగిలిన మండలాల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నియోజక వర్గంలో గ్రామాలలోని సిమెంటు రోడ్లు, సైడ్ కాలువలకు ఇప్పటి వరకు సుమారు 15 నుంచి 20 కోట్ల రూపాయలు వెచ్చించినట్లు తెలుస్తోంది. మొత్తంగా నియోజకవర్గ స్థాయిలో పలు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

"కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి అద్దంకి నియోజకవర్గంలో అభివృద్ధి పనుల్లో వేగం పుంజుకుంది. తారు, సిమెంటు రోడ్లు, డ్రైన్ల కాలువలు, సైడ్ కాలువలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని అభివృద్ధి చేస్తున్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న గొట్టిపాటి ఇప్పుడు మంత్రి అయ్యారు. నియోజకవర్గంలో అన్ని పనులను సక్రమంగా చేస్తున్నారు."

విద్యార్థులకు 10వేల సైకిళ్లు : మరోవైపు అద్దంకి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు దాతల సహకారంతో 10వేల సైకిళ్లను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు. దివ్యాంగులకు సుమారు 150 మందికి ట్రై స్కూటీలను మంత్రి పంపిణీ చేశారు. నియోజకవర్గ అభివృద్దే ప్రధాన అజెండాగా మంత్రి గొట్టిపాటి ముందుకు సాగుతున్నారు.

## భవిష్యత్తులో హైదరాబాద్ ప్లస్ నగరంగా అమరావతి

-మొదటిపేజీ తరువాయి

ప్రదర్శించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చేందుకు ప్రణాళికలు చేస్తున్నారంటూ ప్రజెంటేషన్‌లో తెలిపారు. 1995 నుంచి హైటెక్ సిటీ నిర్మాణం, జీనోమ్ వ్యాలీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, మైక్రోసాఫ్ట్ లాంటి కంపెనీల రాక లాంటి అంశాలను వీడియోలో ప్రస్తావించారు. ప్రస్తుతం క్వాంటం వ్యాలీ, ఏఐ పై ఏపీ ఫోకస్ పెట్టిందంటూ ప్రజెంటేషన్?లో పేర్కొన్నారు.

**పారిశ్రామిక రాష్ట్రంగా ఏపీ**

అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా ఉన్న ఉమ్మడి ఏపీని పారిశ్రామిక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఆర్థిక సంస్కరణల్ని అందిపుచ్చుకున్నట్లు తెలిపారు. నాలెడ్జి ఎకానమీదే భవిష్యత్తు అని ఆలోచన చేసి టెక్నాలజీని ప్రోత్సహించి ఐటీని అందిపుచ్చుకున్నామని చెప్పారు. ఐటీకి సూచికగా సైబర్ టవర్స్ నిర్మాణం చేశామని, మూడు దశాబ్దాలుగా ఆ ఫలితాలను ప్రత్యక్షంగా చూస్తున్నామని దీనిలో భాగంగానే ఐఎస్?బీని కూడా అందిపుచ్చుకున్నామని వెల్లడించారు.

రాజకీయ కారణాల వల్ల ఏపీ రెండు రాష్ట్రాలుగా విడిపోయినా గతంలో తీసుకున్న నిర్ణయాల వల్ల తెలుగు ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచాయని గుర్తుచేశారు. 2024లో మళ్లీ ఏపీలో మేం అధికారంలోకి వచ్చే సమయానికి ఏపీ అంతా సర్వనాశనం అయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రాండ్ పోయింది, వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయన్నారు. విభజన కంటే దారుణంగా రాష్ట్ర పరిస్థితి తయారైందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాదిలోగా పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు.

**అభివృద్ధి కోసం ప్రోగ్రెసివ్ నిర్ణయాలు**

ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడే పరిస్థితికి వచ్చిందని, కూటమిగా మళ్లీ కొన్ని ప్రోగ్రెసివ్ నిర్ణయాలు తీసుకున్నట్లు సీఎం చంద్రబాబు వివరించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లాంటి కీలకమైన నిర్ణయాలు వేగంగా తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం పెట్టుబడుల్ని ఆకర్షించటంలో ఏపీ అగ్రస్థానంలో ఉందన్నారు. ఇప్పుడు క్వాంటం, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్స్ లాంటివే భవిష్యత్ టెక్నాలజీలు అని స్పష్టం చేశారు. స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్ సిటీలను ఏపీలో నిర్మిస్తున్నామని విద్యుత్ సంస్కరణలూ తీసుకువస్తున్నామని వెల్లడించారు.

**గ్రీన్ ఇంధన తయారీలో ఏపీ అగ్రస్థానం**

గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా లాంటివి విద్యుత్ రంగాన్ని శాసిస్తాయన్న చంద్రబాబు సుస్థిర విద్యుత్ ఉత్పాదనతో విద్యుత్ ఛార్జీలు కూడా పెంచాల్సిన అవసరం రాబోదన్నారు. ఇంధనాలు, విద్యుత్ లాంటి వాటి వ్యయం ఎంత తక్కువకు ఇస్తాం అన్నదే ఇప్పుడు అతిపెద్ద సవాలు అని చెప్పారు. ప్రస్తుతం యుద్ధ ప్రభావం ప్రపంచం అంతా పడిందని ఎల్పీజీ కొరత నేపథ్యంలో పీఎన్జీ కీలకంగా మారిందని వెల్లడించారు. దక్షిణ భారత్?లోనే గ్రీన్ ఇంధన తయారీలో ఏపీ అగ్రస్థానంలో ఉంటుందని స్పష్టం చేశారు. తిరుమల లాంటి పుణ్యక్షేత్రాల్లో ఏఐ టెక్నాలజీ ద్వారా దర్శనాల ఎఫీషియన్సీని 15-20 శాతం పెంచగలిగామన్నారు.

**ఏఐ టెక్నాలజీతో డాక్టర్ సేవలు**

ఆధునిక ల్యాబ్ ద్వారా ప్రసాదం తయారీలో వినియోగించే పదార్థాలను కూడా నిత్యం పరీక్షిస్తున్నామని చంద్రబాబు వివరించారు. గతంలో మాదిరి ఇప్పుడు కల్తీ నెయ్యి వాడేందుకు ఆస్కారం ఉండబోదని తేల్చిచెప్పారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యాన్ని నిరంతరం తెలుసుకునేలా డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తున్నామని తెలిపారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డాక్టర్ సేవలు కూడా అందబోతున్నాయని, రైతులకు ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందించబోతున్నట్లు వెల్లడించారు. పాలనలో ఇవాళ తీసుకున్న నిర్ణయాలన్నీ రేపటికి చరిత్ర అవుతాయని చంద్రబాబు చెప్పారు. యుద్ధం తర్వాత మనల్ని మనం చాలా సర్దుబాటు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏపీలో మూడు రీజియన్లుగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతున్నామని తెలిపారు.

## అమరావతి పనుల స్పీడుకు బ్రేక్

-మొదటిపేజీ తరువాయి

పడుతుందని చెబుతున్నారు. సీఆర్డీఏకు కొత్తగా వచ్చిన విజయరామరాజు నాలుగో కమిషనర్ కావడం విశేషం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి వివేక్ యాదవ్ కమిషనర్ గా ఉన్నారు. అనంతరం ఆయనస్థానంలో కాటంనేని భాస్కర్ ను నియమించారు. అయితే వివిధ కారణాలతో తక్కువ సమయంలోనే అతన్ని బదిలీచేసి కన్నబాబును నియమించారు. ఏడాది తర్వాత ఆయన్ను కూడా బదిలీ చేయడం పెద ఎత్తున చర్చనీయాంశంగా మారింది. సీఆర్డీఏ కమిషనర్ కు రైతు జెఏసి మధ్య పొగడడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కన్నబాబు స్తానంలో స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ గా ఉన్న విజయరామరాజును నియమించిన విషయం తెలిసిందే. కొత్త ప్రాజెక్టులన్ని పట్టలెక్కాలంటే సమన్వయం ఎంతో అవసరం అని చెబుతున్నారు.

## రాష్ట్ర పండుగగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
**రాజమండ్రిలో రాష్ట్ర స్థాయి జయంతి**
**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం**

**అమరావతి :** కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని, ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన వెంకటరెడ్డి



జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించాలని నిర్ణయించడంపై సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి... శెట్టి బలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్తని కొనియాడారు. విద్య ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలు వేశారన్నారు. కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో వయోజన విద్యకు కృషి చేసిన మేధావి అని కొనియాడారు. ఆయన చేసిన సేవలను భవిష్యత్తరాలకు తెలియజేయాలన్న లక్ష్యంతో దొమ్మేటి జయంతిని అధికారికంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు.

ఎన్నికల ముందు నిర్వహించిన పాదయాత్రలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని అప్పట్లో మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నారన్నారు. సోమవారం రాజమండ్రిలో దొమ్మేటి వెంటకరెడ్డి రాష్ట్రస్థాయి జయంతిని నిర్వహించనున్నట్లు తెలిపారు. మాట తప్పని నాయకుడంటూ మంత్రి లోకేశ్ పై మంత్రి సవిత ప్రశంసలు కురిపించారు. శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించడంపై ఆ ప్రకటనలో సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# పన్ను వసూళ్ల కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మార్చి 22 (ప్రజా జ్యోతి) :** బద్వేల్ పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ చంద్రమోహన్, మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి మునిసిపల్ సిబ్బందితో కలసి ఆదివారం పన్ను వసూళ్ల కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్వరమే పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పాటు అందించాలాన్నారు. టాప్ 100 మొండి బకాయిదారుల జాబితా బహిరంగ ప్రదేశాల్లో, కూడళ్ళలో ప్రదర్శిస్తామన్నారు.యజమానులు అందుబాటులో లేకపోతే అద్దెదారులకు నోటీసులు అందజేస్తామన్నారు. ఏళ్ళ తరబడి బకాయిలు ఉన్న పన్ను ఎగవేతదారులు తక్షణమే పన్నులు చెల్లించకపోతే వ్యాపార సముదాయాలు సీజ్ చేస్తామన్నారు.తొలుత డిస్ట్రెస్ వారెంట్లు -- అనంతరం జప్తు ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు.ఈ నెలాఖరు లోపు ఇంటి పన్నులు చెల్లిస్తే వడ్డీలో 50 శాతం రాయితీ కలదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పన్నుల వసూళ్లకు సిబ్బంది తో 23 టీమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని,సిబ్బంది అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అనిస్పెషల్ ఆఫీసర్ చంద్ర మోహన్, మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ కృషి చేయాలి

## - మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 22 (ప్రజా జ్యోతి) :** పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి తెలిపారు.స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలన దిశగా మునిసిపల్ కమీషనర్ చర్యలు చేపట్టి తనిఖీ లు చేయడం జరిగినది.ఈ సందర్భంగా పట్టణంలోని మటన్ షాప్‌ల యజమానులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే పర్యావరణ మరియు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు.ప్లాస్టిక్ కవర్లకు బదులుగా పర్యావరణహితమైన ప్రత్యామ్నాయాలు వినియోగించాలని సూచించారు.చికెన్, మటన్ కొనుగోలు చేసేటప్పుడు ప్రజలు తప్పనిసరిగా స్టీల్ క్యారియర్లు తీసుకురావాలని కోరడమైనది. ప్లాస్టిక్ కవర్లు వినియోగించకుండా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ సహకరించాలన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం జరిపితే జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా మరియు ప్లాస్టిక్ రహితంగా మార్చడంలో వ్యాపారులు సహకరించాలని కమీషనర్ కోరారు.

# తెలుగుదేశం పార్టీ యువనేత ముత్యాల సాయిసిద్ధార్థ మృతి విషాదం!..

## సి.పి.ఎం,పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ !..





**వి.ఆర్.పురం,మార్చి22(ప్రజాజ్యోతి)**తెలుగుదేశం యువ నాయకుడు ముత్యాల సాయి సిద్ధార్థ,అకాల మరణం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.ఈ ఘటనపై సి.పి.ఎం,పార్టీ పోలవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆదివారం వడ్డిగూడెంలోఉన్న సిద్ధార్థ నివాసానికి జిల్లా మండల సి.పి.ఎం,పార్టీ, నాయకులు చేరుకుని ఆయన పార్థీవదేహానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.కుటుంబ సభ్యులకు పరామర్శలు తెలియజేసి ధైర్యంచెప్పారు.ఈ సందర్భంగా బొప్పెన కిరణ్ మాట్లాడుతూ,సిద్ధార్థ మృదుస్వభావి,మర్యాదగల యువకుడని,అతను చాలాచిన్న వయసులోనే మృతిచెందడం బాధాకరమని ఆవేదన చెందారు. ఆయన మరణం కుటుంబానికి, స్నేహితులకు,తీరనిలోటని పేర్కొన్నారు.మాజీ జడ్పి.టి.సి, ముత్యాల రామారావు,అమితా రాణి దంపతులకు ఈ సంఘటన తీవ్రవిషాదాన్నిమిగిల్చిందని,సిద్ధార్థకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు వారి బాధ వర్ణనాతీతమని విచారం వ్యక్తం చేశారు.పార్టీ తరఫున కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈకార్యక్రమంలో సి.పి.ఎం,పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నం రాజులు,సోయం చినబాబు,మండల పార్టీ కార్యదర్శి పులి సంతోష కుమార్,ఎం.పి.టి.సి, పూనెం ప్రదీప్ కుమార్ మండల నాయకులు పంకు సత్తిబాబు,గుండిపూడి లక్ష్మణరావు పోడియం శ్రీరామమూర్తి,నాల్లారపు ప్రకాష్ రావు,కుంజా కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సీ అమలు ఆర్థిక బకాయిల సాధన కోసం పోరు తీవ్రతరం

## -మార్చి 24న తాలూకా కేంద్రాలలో రిలే దీక్షలు.

## -యుటిఎఫ్ కడప జిల్లా శాఖ హెచ్చరిక.



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మార్చి 22 (ప్రజా జ్యోతి) :** 12వ పిఆర్సీ అమలు, ఆర్థిక బకాయిల చెల్లింపు, పెండింగ్ డిఏల విడుదల, సిపిఎస్ రద్దు తదితర డిమాండ్ల సాధన కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో రణభేరి-3.0 పేరుతో పోరాటం తీవ్రతరం చేయనున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు హెచ్చరించారు. ఆదివారం ఉదయం కడప లోని యూటీఎఫ్ భవన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. 12వ పిఆర్సీ గడువు ముగిసి మూడేళ్లు కావస్తున్నా పిఆర్సీ కమిషన్ ను ఏర్పాటు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం కనపరుస్తున్నదన్నారు. తాము అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని ఆర్భాటంగా హామీలిచ్చిన కూటమి పెద్దలు, వైసీపీ ప్రభుత్వ హయాంలో నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ తన బాధ్యతలకు రాజీనామా చేసి ఏడాదిన్నర కాలం కావస్తున్నా చైర్మన్ ను నియమించకుండా తాత్సారం చేయడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. గతంలో వైసీపీ ప్రభుత్వం రివర్స్ పిఆర్సీని అమలు చేసి, ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసగిస్తే, కూటమి ప్రభుత్వం సైతం అదే బాటలో నడుస్తున్నదని ఆరోపించారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఆర్థిక బకాయిలను ఆరు నెలల్లోగా చెల్లిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం కేవలం 9 వేల కోట్ల రూపాయలను మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుందన్నారు. ఇంకా ఉద్యోగులకు చెల్లించాల్సిన 30 వేల కోట్ల బకాయిల చెల్లింపులపై స్పష్టత లేదన్నారు. బకాయిలను ఎప్పటిలోగా చెల్లిస్తారో స్పష్టం చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. డిఏ లు సకాలంలో చెల్లించకపోతే ఉద్యోగులు ఎలా జీవిస్తారని ప్రతిపక్ష హోదాలో గగ్గోలు పెట్టిన కూటమి పెద్దలు మూడు డిఏ లను చెల్లించకుండా కాలయాపన చేయడం ఏంటని వారు నిలదీశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ రెండేళ్ల కాలంలో ఒకే ఒక్క డిఏ చెల్లింపు తప్ప ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎలాంటి ఆర్థిక ప్రయోజనం చేకూర్చలేదన్నారు. సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం అమలుపై కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పదేపదే గొప్పగా ప్రకటించుకుంటున్న కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రెండేళ్లు వేచి చూశామని, ప్రభుత్వ విధానంలో మార్పు రాకపోతే ఇక పోరాటం తప్పదని వారు హెచ్చరించారు. ఇప్పటికే రణభేరి 1.0, రణభేరి 2.0 పేర్లతో పోరాటాలు చేపట్టామని, అయినప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేకపోవడం తగదన్నారు. ఉద్యోగుల సైతం ప్రభుత్వంలో, ప్రజలలో భాగమనే విషయాన్ని పాలకులు గుర్తెరగాలన్నారు. పిఆర్సీ అమలుకు నోచుకోకపోవడం, ఆర్థిక బకాయిల చెల్లింపులు పూర్తిస్థాయిలో జరగకపోవడంతో పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి 12వ పిఆర్సీ ని ఏర్పాటు చేయాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 29 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని, ఆర్థిక బకాయిల చెల్లింపులకు రోడ్ మ్యాప్ ప్రకటించి, నిర్ణీత గడువులోగా చెల్లించాలని, పెండింగ్ డిఏ లను విడుదల చేయడంతో పాటు, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం మార్చి 24వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా తాలూకా కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నామని, ఏప్రిల్ 1, 2 తేదీలలో జిల్లా కేంద్రాలలో ఏప్రిల్ 15 నుండి 19 వరకు రాష్ట్ర కేంద్రంలో నిరాహార దీక్షలు చేపట్టనున్నట్టు వారు వివరించారు. అప్పటికీ ప్రభుత్వం దిగి రాకపోతే ఏప్రిల్ 28వ తేదీ "ఛలో సెక్రటేరియట్" కార్యక్రమాన్ని నిర్వహించి సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. యుటిఎఫ్ చేపట్టిన రణభేరి పోరాట కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, ఎ.డి.దేవదత్తం, ఎ.వీరనారాయణ, సి.సుదర్శన్, జె.వి.సుబ్బారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి ఎన్నిక

## చైర్మన్ గా డాక్టర్ సంకుల మహాలింగప్ప బుడగ జంగం

## వైస్ చైర్మన్ లు గా యం.సురేష్ వర ప్రసాద్, యం రాజా రమేష్ లు ఎంపిక



**మార్చి 22 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి )** ఏప్రిల్ 14న ఎమ్మిగనూరు పట్టణంలో వేలాది మందితో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలకు కమిటి కన్వీనర్ యస్.దేవ సహాయం, కోర్ కమిటి సభ్యులు ఎల్.ఐ.సి.పరిగెల భాస్కర్, జి.ఆనంద్ చైతన్య మాదిగ, కదిరికోట ఆదెన్న, టీచర్ ఆరెకంటి భాస్కర్ ల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కెవిపిఎస్ కార్యాలయం నందు సమావేశం నిర్వహించి 2026- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జయంతి ఉత్సవ కమిటి చైర్మన్ గా ఎస్సీ బేడ,బుడగ జంగాల సామాజిక వర్గానికి చెందిన ఎర్రకోట గ్రామ నివాసి డా.సంకుల మహాలింగప్ప బుడగ జంగం,వైస్ చైర్మన్ లుగా హెల్త్ డిపార్ట్ మెంట్ సూపర్ వైజర్ యం .సురేష్ వరప్రసాద్, ఎస్సీ మా లసామాజిక వర్గానికి చెందిన కలుగొట్ల గ్రామ నివాసి మాల రాజా రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు ఉత్సవ కమిటి సభ్యులుగా డాక్టర్ డి.బాలయ్య, టీచర్ ఎరుకల కృష్ణ, బుడగ జంగం రుద్రాక్షల పెద్దయ్య, యస్. రాజు, రోజా ఆర్ట్స్ ఉసేని, కనకవీడు రాజు, బుడగ జంగం రుద్రాక్షల దస్తగిరి, గంజహళ్లి మహదేవ్ మాదిగ, సుమాల అంతోని, ముగతి నరసన్న, గుడికల్ స్వామి దాసు, సప్పోగు తిమ్మన్న, గంధాలం దుబ్బన్న, దళిత చర్మకారుల నుండి సుమాల రాజు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక నాయకుడు అల్వాల నాగరాజు, గోనెగండ్ల దప్పు కళామండలి కరుణాకర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులను సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హాలహర్వి దావీదు, ఆర్ అండ్ బి సూపర్ వైజర్ కె. తిమ్మాపురం ప్రభు కుమార్, ఎస్సీ బేడ,బుడగ జంగం నాయకులు రుద్రాక్షల బజారి, మాజీ కౌన్సిలర్ ఇప్పే నరసప్ప, కలుగొట్ల బుడగ జంగం నడిపన్న, ముగతి విలేకరి సోమన్న ,దేవబెట్ట హనుమంతు,బనవాసి జయపాల్, సోగనూరు రాముడు, మాచాపురం మాల గంగన్న,కంబళ దిన్నె శ్యాంసోను, బొంబాయి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజేనువారిపల్లి గ్రామస్తులపై దాడి చేసి గాయపరిచిన వారిని అరెస్టు చేయాలి

## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలి

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ





**మదనపల్లె మార్చి 22 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం పిచ్చలవాండ్లపల్లి పంచాయతీ ఎర్రజేనువారిపల్లి గ్రామస్తులపై త్రాగునీరు బోరు విషయం లో గ్రామస్తులపై దాడి చేసిన గాయపరిచిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.సాంబశివ , జిల్లా సమితి సభ్యులు మాధవ్ డిమాండ్ చేశారు.ఆదివారం సీపీఐ నాయకులు ఎర్రజేనువారిపల్లి గ్రామస్తులతో మాట్లాడి, దాడిలో గాయపడిన వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఎర్రజేనువారిపల్లి గ్రామంలో గ్రామస్తులపై దాడి చేసిన వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి గ్రామాల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి కోరారు దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్ చేస్తోందన్నారు . దాడి చేసిన వారు తిరిగి దాడి చేస్తామనిబెదిరిస్తున్నారని,గాయపడిన వారిని రక్షిణ కల్పించాలని కోరారు.అదేవిధంగా, ప్రభుత్వ బోరు నీటిని కొంతమంది ప్రభావశీలులు తమ వ్యక్తిగత వ్యవసాయ అవసరాలకు అక్రమంగా వినియోగించుకోవడం వల్ల గ్రామంలోని సామాన్య ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇది ప్రజా ఆస్తి దుర్వినియోగం మాత్రమే కాకుండా, గ్రామ ప్రజల హక్కులను కాలరాస్తున్న చర్యగా మేము భావిస్తున్నామని తెలిపారు. ఈ అక్రమాలను వెంటనే నిలిపివేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు.ఎర్రజేనువారిపల్లి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, అవసరమైతే కొత్త బోర్లు, నీటి ట్యాంకులు ఏర్పాటు చేసి ప్రజలకు నిరంతర నీటి సరఫరా కల్పించాలని సంబంధించిన అధికారులను కోరారు గ్రామస్తులు అనారోగ్యంతో ఇబ్బందులు పడితే గ్రామానికి అంబులెన్స్ కూడా వచ్చే రోడ్డు కూడా సారిగా లేదని , తక్షణమే సీసీ రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజమ్మ,అలివేలు, నాగమణి, వసంత, లక్ష్మి, నారాయణ,గోవిందప్ప, సురేంద్ర,హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాల సిద్ధార్థ మృతి తెలుగుదేశం పార్టీకితీరనిలోటు!..

## ముత్యాల సిద్దార్ధ కుటుంబాన్ని అన్నీవిధాలాఆదుకుంటాం!..

## సిద్ధార్థ పార్థివ దేహంపై పుష్ప మాలవేసి నివాళ్ళర్పించిన శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి, ప్రముఖులు!..

## ఎమ్మెల్యే,రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి!..







**వి.ఆర్.పురం,మార్చి22(ప్రజాజ్యోతి)** తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ బి.సి విభాగం అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ అకాలమరణం పార్టీకి తీరనిలోటని రంపచోడవరం శాసన సభ్యురాలు,రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. వరం మచంద్రపురం,మాజీ జడ్పీ.టి.సి,సీనియర్ నాయకులు ముత్యాల రామారావు,కుమారుడు నియోజకవర్గ బి.సి,విభాగం అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ శనివారం మరణించారు.ఈ సందర్భంగా,ఆమెఆదివారం ఆయన భౌతిక కాయంపై మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,ఆధ్వర్యంలో పుష్పమాల ఉంచిసంతాపం వ్యక్తంచేశారు.కుటుంబసభ్యులను ఓదార్చారు.కుటుంబ సభ్యులు, సన్నిహితులు దుఃఖాన్ని చూసిన ఆమె కన్నీరు పెట్టుకున్నారు. సిద్ధార్థ మృతి కేవలం కుటుంబానికే కాకుండా తె.దే.పా పార్టీకి చాలా తీరనిలోటన్నారు.సిద్ధార్థ గతంలో మండలస్థాయిలో కో ఆర్డినేటర్ గా పనిచేసినట్లు,ఆయనసేవలను పార్టీపట్ల ఆయనకిఉన్న నిబద్ధతను గుర్తించి నియోజవర్గ బి.సి,విభాగంఅధ్యక్షులుగా చేసినట్లు పేర్కొన్నారు.ఇంతలో విధి అసూయచెంది,ఇలా అకాల మరణం కలచివేసినట్లు ఆమెపేర్కొన్నారు.ఆయన కుటుంబాన్ని పార్టీపరంగా అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, చింతూరు మండల పార్టీ అధ్యక్షులు జమాల్ ఖాన్,మండల ఉపాధ్యక్షులు చెలికాని ఉమా మహేశ్వరరావు,జి .రంజిత్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు,జిల్లా రైతు విభాగం నాయకులు ఇంటి భాస్కరరావు, రసూల్,బట్టు భాస్కర రావు, మడకం చిన్ని,తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ పరిశ్రమల్లో స్థానిక యువతకు 75% ఉద్యోగాలు ఇవ్వాలి

## -CITU డిమాండ్

### గ్రామాల అభివృద్ధి చెయ్యకపోతే ప్రజా పోరాటాలు తప్పవు.

### అవసరమైనా నైపుణ్య శిక్షణ ఇవ్వాలి.



**బనగానపల్లె ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి 22 :** నంద్యాల జిల్లాలోని బనగానపల్లె నియోజకవర్గంలోని కొలిమిగుండా మండలంలోని సిమెంట్ పరిశ్రమల కోసం భూములు కోల్పోయిన రైతులకు పూర్తిగా నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఇప్పటికే కాంట్రాక్టు మామూలుగా పనిచేస్తున్న కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలంలోని కొలిమిగుండ్ల, నాయినిపల్లె , పెట్నికోట ,గోరుమాన్ పల్లె,తుమ్మలపెంట, అంకిరెడ్డి పల్లె, కలవటాల నందిపాడు గ్రామాలలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్ర కు సీఐటీయూ జిల్లా నాయకులు సుధాకర్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగ రావు సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి యేసురత్నం, ఏ నాగరాజు, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, వీరితో పాటు నంద్యాల జిల్లా నాయకులు ఎల్లయ్య,లక్ష్మణ్, బాల వెంకట్, వెంకటలింగం ,శివరాం ,సుబ్బయ్య, రామ్ నాయక్,తిరుపతయ్య, నాగమణి, దావీదు, రేణుకదేవీ, పద్మావతీ, సుబ్బారాయుడు, పుల్లారెడ్డి, రామ్మోహన్, రామసుబ్బయ్య తో పాటు 100 మంది సీఐటీయూ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీకి ప్రతిష్ఠాత్మక సి ఐ ఐ గోల్డ్ అవార్డు.

### పరిశ్రమ భద్రతా నాయకత్వంలో మరో మైలురాయి.



**ముత్తుకూరు, మార్చి 22( ప్రజా జ్యోతి)** భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్, పరిశ్రమ భద్రతా రంగంలో తన విశిష్ట నాయకత్వానికి గాను, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ అందజేసే ప్రతిష్టాత్మక ఇండస్ట్రీస్ సేఫ్టీ లీడర్ షిప్ అవార్డు 2025 ను విద్యుత్ ఉత్పత్తి తోపాటు ఎనర్జీ విభాగంలో అందుకుంది. ఆదివారం ప్రాజెక్టు సీఈవోజన్మే జయ మహా పాత్ర ఈ విషయాన్ని ఆదివారం మీడియాకు తెలియజేశారు. విశాఖపట్నంలో నిర్వహించిన సిఐఐ ఆంధ్రప్రదేశ్ వార్షిక సమావేశం మరియు ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్సైన్స్ అవార్డు 2025 కార్యక్రమంలో ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీకి అందజేయబడింది. సంస్థ తరఫున మెయింటెనెన్స్ విభాగాధిపతి ప్రవీణ్ కుమార్ సుంకర, మరియు హెచ్ ఎస్ ఈ విభాగానికి చెందిన ఏ జి ఎం పి. లక్ష్మీపతి రాజు ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈవో మాట్లాడారు. అత్యున్నత భద్రతా ప్రమాణాలను పాటించ డంలో ప్రాజెక్ట్ ఆశయాలను నిబంధనలను ప్రతిబింబించే ఈ ప్రతిష్టాత్మక అవార్డును అం దుకోవడం ఎంతో ఆనం దంగా ఉందన్నారు. ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీలో భద్రత ప్రతి చర్యలో ప్రధానంగా ఉంటుందని ఆయన తెలిపారు.గుర్తింపు మరింత సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన పని వాతావరణాన్ని సృష్టించడానికి మా కృషిని కొనసాగించేందుకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. సిఐఐ ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్సైన్స్ అవార్డు సంస్థలు పరిశ్రమ భద్రత మరియు ఆరోగ్య నిర్వహణలో చూపిన విశిష్ట కట్టుబాటును గుర్తించడానికి ప్రదానం చేస్తాయి అన్నారు. అవార్డు సాధించడం ద్వారా విద్యుత్ తో పాటు ఎనర్జీ రంగంలో భద్రతా నాయకత్వంపై ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ యొక్క దృఢమైన దృష్టిని మరోసారి ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు.

# ఒమ్మంగిలో 2000-01 పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**--25 సం.ల తరువాత కలిసికోవడంతో అవధులు లేని ఆనందం**

**--పాల్గొన్న 40 మంది పూర్వ విద్యార్థులు**

**-- విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఘన సన్మానం**



**కాకినాడ జిల్లా మార్చి 22( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** 25 సంవత్సరాల కిందట చదువుకొని వివిధ ప్రాంతాలలో ఉంటున్నవారు,ఒకచోట చేరి తమ జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్న తరుణంలో పూర్వ విద్యార్థులుగా గురువులను కలవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పూర్వ విద్యార్థులు,గురువులు పేర్కొన్నారు.ప్రత్తిపాడు మండలంలోని ఒమ్మంగి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2000-2001 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ మా వద్ద విద్యను అభ్యసించి వివిధ హోదాలలో, వ్యాపార సంస్థలలో ఉంటూ ఒక అమూల్యమైన రోజుగా ఈ అపూర్వ విద్యార్థుల కలయిక సమ్మేళనం అనేది మా జీవితంలో మరిచిపోని రోజు అని వారు తెలిపారు.అనంతరం పాత రోజుల్లో విద్యార్థులతో ఉన్న తీరును వారు గుర్తు తెచ్చుకొని,తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.తదుపరి పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము నేర్చుకున్న ఈ పాఠశాల మాకు ఒక మంచి మార్గదర్శకం అయిందని,మా గురువులు యొక్క విద్య ద్వారా,ఆశీస్సుల ద్వారా మా జీవితాన్ని సుఖవంతంగా ఉండేటట్లు జరగడం మా పూర్వజన్మ సుకృతమని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఆ కాలంలో గురువుల వద్ద విద్యార్థులు చేసిన తీపి గుర్తులను వారు గుర్తు తెచ్చుకొని తమ ఆనందాన్ని వేదిక ద్వారా అందరికీ అందించిన వైనం విశేషంగా ఆకట్టుకుంది అని తెలిపారు.అంతేకాకుండా పాఠశాల ఔన్నత్యాన్ని,పూర్వ విద్యార్థులుగా మమ్ములను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన పాఠశాలకు,ఉపాధ్యాయులకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని వారు తెలిపారు.భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధిలో తాము కూడా భాగస్వాములు అవుతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది విద్యార్థులకు పైగా పూర్వ విద్యార్థులతో పాటు అప్పటి ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు శివప్రసాద్, పెద్దబ్బాయి,సూర్యారావు,భాష్యం, తేజోమూర్తుల సత్యనారాయణ,అన్నపూర్ణ,శైలజ,విద్యార్థులు గోపు గంగారావు,రామకుర్తి వెంకట్రావు,మొండి లోవప్రసాద్,కొప్పన నందీశ్వరావు (నాని) పెద్దిరెడ్డి దొరబాబు,గాది రామాంజనేయులు,పెద్దిరెడ్డి నాగేశ్వరరావు,పసుమర్తి సర్వారావు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సర్వీసును పునరుద్ధించాలి



**హోళగుంద, మార్చ్ 22, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆదోని – హోళగుంద – ఎల్లార్తి బస్సు సర్వీసును పునరుద్ధించాలని ఆదివారం ప్రయాణికులు,ప్రజలు కోరారు.నిత్యం వ్యాపారం, ఇతర అవసరాల నిమిత్తం ఆదోని పట్టణానికి తిరిగే ప్రయాణికులకు సాయంత్రం అయితే సమయానికి బస్సు సర్వీసులు లేవని వాపోయారు. ప్రయాణికులు బస్సు సర్వీసు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ప్రైవేటు వాహనాలు మాట్లాడుకుని గ్రామానికి చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆర్టీసీ డిపో మేనేజర్ చర్యలు తీసుకుని బస్సు సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# అర్సెలర్ మిట్టల్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

**-- ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు.**





**తేది. 22/03/2026.ప్రజాజ్యోతి న్యూస్ :** పాతపట్నం మండలం తామర గ్రామంలో డోర్ టు డోర్ డ్రైవ్ ద్వారా ప్రజలకు ప్లాంట్ ప్రారంభం పై అవగాహన కల్పించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు కానున్న అర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి సంబంధించి పాతపట్నం నియోజకవర్గంలో విస్తృత ప్రచారం కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఈరోజు పాతపట్నం మండలం తామర గ్రామంలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.మార్చి 23న జరగనున్న ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజలను ఆహ్వానిస్తూ ఇంటింటికీ వెళ్లి వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రత్యేకంగా 42 క్లస్టర్లలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ప్లాంట్ ద్వారా సుమారు 20,000 ప్రత్యక్ష ఉద్యోగాలు, 55,000 నుంచి 60,000 వరకు పరోక్ష ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే పరిశ్రమ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రోడ్లు, విద్యుత్, కాలువలు వంటి మౌలిక వసతులు మెరుగుపడతాయని తెలిపారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సభలు, బైక్ ర్యాలీలు, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అలాగే కృతజ్ఞతలు సీఎం. కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఇంచార్జులు, కార్యకర్తలు, యువత మరియు టీడీపీ అనుబంధ సంఘాలు పాల్గొన్నారు.

# శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు అందించిన అసలైన జ్ఞానం!



"బనగానపల్లె (ప్రతినిది )ప్రజా జ్యోతి మార్చి 22 : నీవే మహాశక్తివి" అని ఈ మానవుని ఉద్దేశించి బ్రహ్మంగారు ఎప్పుడో చెప్పారు. ఇక ఇంతకుమించి సాక్ష్యం ఏం కావాలి? మన శరీరంలోనే సర్వం పెట్టుకొని, ఎక్కడెక్కడో తిరుగుతూ ఉంటాము. ఆ తత్వం మనం పట్టుకోవాలి. ఇవి మీకు సూటిగా, స్పష్టంగా అర్థమయ్యేలా వివరిస్తాను చూడండి.శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు అందించిన అద్భుతమైన విషయాలను వదిలేసి, మనం కేవలం కాలజ్ఞానం, ప్రళయాలు, వేప చెట్టుకు పాలు కారుతాయి అనేవి కాదు.. ఇవి మాత్రమే కాదు పట్టుకోవాల్సింది. స్వామి వారు మనకు అందించిన జ్ఞానం అంతకంటే చాలా గొప్పది.సామాన్య వ్యక్తికి కూడా అర్థమయ్యేలా ఆ ఆరు చక్రాల గురించి క్లుప్తంగా ఇక్కడ తెలిపే ప్రయత్నం చేస్తాను??

**మన శరీరంలోని శక్తి కేంద్రాలు – షట్చక్రాలు:**

**మూలాధార చక్రం:** వెన్నెముక చివర ఉంటుంది. ఇది మనకు ధైర్యాన్ని, జీవితంలో ఒక స్థిరత్వాన్ని ఇస్తుంది.

**స్వాధిష్ఠాన చక్రం:** పొత్తికడుపు భాగంలో ఉంటుంది. ఇది మన సృజనాత్మకతకు, సంతోషకరమైన భావోద్వేగాలకు మూలం.

**మణిపూరక చక్రం:** నాభి (బొడ్డు) దగ్గర ఉంటుంది. ఇది మన ఆత్మవిశ్వాసాన్ని, ఏదైనా సాధించాలనే సంకల్ప బలాన్ని పెంచుతుంది.

**అనాహత చక్రం:** గుండె మధ్యలో ఉంటుంది. ఇది ప్రేమ, కరుణ మరియు ఇతరుల పట్ల దయను కలిగిస్తుంది.

**విశుద్ధ చక్రం:** గొంతు భాగంలో ఉంటుంది. మనం స్పష్టంగా మాట్లాడటానికి, మనలోని భావాలను ఇతరులకు అర్థమయ్యేలా చెప్పడానికి ఇది తోడ్పడుతుంది.

**ఆజ్ఞా చక్రం:** కనుబొమ్మల మధ్య (భృకుటి) ఉంటుంది. దీన్నే 'మూడో కన్ను' అంటారు. ఇది మన తెలివితేటలకు, సరైన నిర్ణయాలు తీసుకునే వివేకానికి కేంద్రం.

ఈ చక్రాలన్నింటికీ పైన తల భాగంలో సహస్రార చక్రం ఉంటుంది, ఇది మనల్ని పరమాత్మతో అనుసంధానం చేస్తుంది.కేవలం బయట జరిగే వింతల గురించి ఆలోచించడం మానేసి, మన లోపల ఉన్న ఈ అద్భుత శక్తులను తెలుసుకోవడమే బ్రహ్మంగారు మనకు అందించిన నిజమైన ఆధ్యాత్మిక మార్గం.. సర్వం శ్రీ వీరబ్రహ్మేంద్ర దివ్యచరణారవిందారపణమస్తు.

# అత్యంత వైభవంగా గంగమ్మ జాతర ,





**ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, మార్చ్ 22 ,** చెన్నూరు మండలంలోని బుడ్డయ్యపల్లి గ్రామంలో శ్రీ శ్రీ గంగమ్మ జాతర అత్యంత వైభవంగా నిర్వహించారు. జాతర నందు కోలాటం, కట్టేసాము, నిర్వహించారు ప్రజ లు రంగులు జల్లుకుంటూ ఆనందోత్సవాలు గంగమ్మ జాతర, ఆదివారం సాయంకాలము గాలి దేవర వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి జంతుబలిని ఇచ్చారు. ఎటువంటి అవాయించిన సంఘటనలు సంఘటనలు జరగకుండా చెన్నూరు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మెలియాపుట్టిలో 23న రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన



**మెలియాపుట్టి (ప్రతినిది )ప్రజా జ్యోతి మార్చి 22 :** రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బోజిరెడ్డి రేపు 23వ తేదీ సోమవారం మెలియాపుట్టి లక్ష్మీ కళ్యాణ మండపం లో గ్రీవెన్స్ వేదిక నిర్వహిస్తారని డిఎల్ఓ జిల్లా అధ్యక్షుడు సవర కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఆదివాసీలు అందరూ తమ సమస్యలపై వినతిపత్రం రూపంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కు అందజేయాలని కోరారు. తరువాత శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారని కుమార్ తెలిపారు.

# చెయ్యేరులో అద్భుతంగా పూల తోటలు సాగు చేస్తున్న రైతు శ్రీహరి



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడి వరం నియోజకవర్గం కాట్రేనికోన మండల వాసులు ఒక పెళ్లి లేదా వేరే ఏదైనా ఫంక్షన్ కి, ముఖ్యంగా పూజ లకు పువ్వులు కావాలంటే రావుల పాలెం, కడియపులంక తదితర ప్రాం తాల కు వెళ్లి తెచ్చుకోవాలి అంటే వెళ్లి రావడానికి సుమారుగా మూడు వం దల రూపాయలు ఖర్చు అవుతుంది . ఇకపై పువ్వుల కోసం అంత దూరం వెళ్ళాల్సిన అవసరం లేదు.కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామపంచాయతీ పరిధి మారకోడు లో చామంతిపూలు , బంతిపూలు మల్లెపూలు అద్భుతంగా పండిస్తున్నారు. గోడి శ్రీహరి అనే రైతు గత రెండు సంవత్సరాలనుండి ఇక్కడ బంతి, చామంతి,మల్లి పూలు పండిస్తున్నాడు.సుమారు రెండు ఎకరాల భూమి లో పండిస్తున్నానని, పశువుల పెంట తదితర సేంద్రియ ఎరువులు వాడి అధిక దిగుబడులు పొందానని అయన తెలిపారు. వచ్చే సంవత్సరం పంట విస్తీర్ణంమరింత పెంచుతానని, పూజలు, ఏదైనా శుభ కార్యక్రమాలకు పూలు కావాలంటే తమను సంప్రదించాలని శ్రీహరి కోరారు.వ్యవసాయం, చెరువులు రాణించక పోవడం తో చెయ్యేరు లోని కొంతమంది రైతులు ఉద్యానవన పంటలైన ఈ పూల తోటల పెంపకం వైపు మొగ్గు చూపుతున్నారు.

# ఆక్వా రైతులు సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని ఆక్వా రైతు సంఘం అధ్యక్షుడు త్సవటపల్లి నాగభూషణం పిలుపు




**కాట్రేనికోన ప్రజాజ్యోతి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం చెయ్యేరు లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. దేశాల మధ్య యుద్ధాన్ని సాకుగా చూపుతూ తన్నుకు 30000 నుండి 40000 వరకు రొయ్యరేటు దిగజార్చారని దుయ్యబట్టారు.ఆదివారం వీరవాసరంలో నిర్వహించే సభకు ఆక్వా రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.చెయ్యేరు నుండి ఆక్వా రైతులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలి వెళ్లారు.

# వై ఎస్ ఆర్ సి పి కాకినాడ జిల్లా అధ్యక్షులు జన్మదినవేడుకలు ఘనంగా



**ప్రజా జ్యోతి బి ఎస్ వి ప్రసాద్:**పత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో ము రళిరాజుగారి నివాసంలోని కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రివర్యులు శ్రీ ద ాడిశెట్టి రాజా గారి జన్మదిన వేదికలో ఘనంగా ఏర్పాటు చేసి కేక్ కట్ చేసిన లిప్రతి ్తపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఁ నరసాపురం పార్లమెంటు పరిశీల కులుఁ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు కార్యక్ర మంలో వైస్ సర్పంచ్ బొల్లు సీతారామరాజు ,మచ్చర్ల దాసు ,కోలా తాతబాబు ,బొల్లు నాగేశ్వరరావు ,జువ్వల దొరబాబు ,మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ ,కోన బాబ్జి,, పోకనాటి వెంకన్న ,దాడి పుత్తయ్య ,నల్ల వెంకటేష్ ,14 వార్డ్ నెంబర్ గదుల శివ ,గళ్ళ నాగరాజు ,యాళ్ల ఏసు ,దొడ్డిపట్ల శివ గారు ముఖ్య నాయకులు పాల్గొన్నారు


# అధికారుల నిర్లక్ష్యంతో పునఃప్రారంభానికి నోచుకోని పాత అంబేద్కర్ గురుకులం

### మండల కేంద్రంలోని పాత గురుకులాన్ని యదావిధిగా కొనసాగించాలి సిపిఐ డిమాండ్



**బ్రహ్మంగారి మఠం- ప్రజా జ్యోతి మార్చి 22:** అంబేద్కర్ గురుకులం అధికారుల నిర్లక్ష్యం వల్ల మండల కేంద్రంలోని పాత అంబేద్కర్ గురుకుల పాఠశాల పునఃప్రారంభానికి నోచుకోలేదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ ఆరోపించారు. ఆదివారం సిపిఐ బృందం పాత గురుకుల పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబ్రహ్మంగారిమఠం మండల కేంద్రము పరిధిలో ఎస్సీ జనాభా ఎక్కువగా ఉండటం కారణంగా పాత గురుకుల పాఠశాలను పున ప్రారంభించాలని ఆయన అన్నారు. పాత అంబేద్కర్ గురుకుల పాఠశాల భవనం అధికారుల నిర్లక్ష్యం వల్లనే పాఠశాల పునఃప్రారంభానికి నోచుకోలేదని అయన ఆరోపించారు. విద్యార్థులను మహా గురుకులం కీ తరలించేటపుడు అధికారులు పాత గురుకులాన్ని మరల ప్రారంభిస్తామని ఈ గురుకులం ఎంతోమంది పేద విద్యార్థులకు ఉన్నత స్థాయికి వెళ్లేందుకు మంచి క్రమశిక్షణ, నడవడిక నేర్పిందని, ఈ భవనం 1988 లో ప్రారంభించారని అప్పటినుండి పాఠశాల ఎంతోమంది పేద విద్యార్థులు అక్కడ చదువుకోవడం మంచి విద్యాబోధనతో చక్కటి వాతావరణం లో పుణ్యక్షేత్రంలో ఈ పాఠశాల నడిచేదని అధికారులు, రాజకీయ నేతలు తిరిగి మళ్లీ అదే పాఠశాలను అక్కడ ప్రారంభించేందుకు ప్రభుత్వానికి నివేదికను పంపించామని మాటలు చెప్పారని, ప్రస్తుతం పాఠశాలకు మరమత్తు పనులు కొన్ని భవనాలకు పనులను చేపించి మరల పాత గురుకుల పాఠశాలలో తరగతులను ప్రారంభించేందుకు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెల్లి పాఠశాలను పునః ప్రారంభించాలని అయన తెలిపారు. మహా గురుకుల పాఠశాలలో 700 విద్యార్థులు ఉన్నారని ఐదో తరగతి నుండి, ఇంటర్ వరకు విద్యార్థులు చదువుతున్నారన్నారు. విద్యార్థులకు వసతులు సరిగ్గా లేవని వర్కర్ ల కొరత ఉందని, జిల్లా అధికారులు వర్కర్ల కొరత లేకుండా విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, వసతి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే విద్యా సంవత్సరంలో పాత గురుకుల పాఠశాలను యధావిధిగా కొనసాగించకపోతే ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి





### అనారోగ్య బాధిత కుటుంబానికి పరామర్శ
### ఎటపాక మండలంలో నాగులపల్లి ధనలక్ష్మి పర్యటన

**ఎటపాక, మార్చి 22 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆదివారం ఎటపాక మండలంలో విస్తృతంగా పర్యటించారు. పలు సామాజిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొని స్థానిక నాయకులు, కార్యకర్తలతో మమేకమయ్యారు. ఎటపాక మండలం గుండాల గ్రామ సర్పంచ్ సీతాలక్ష్మి--రాము దంపతుల కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకకు ధనలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన వధూవరులను పూలమాలలతో అభినందించి, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుటుంబ సభ్యులతో ఆమె కాసేపు ముచ్చటించారు. అనంతరం, నెల్లిపాక ఎంపీటీసీ అంజలి కుమార్తె అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ధనలక్ష్మి, భద్రాచలం సమీపంలోని వారి నివాసానికి వెళ్లారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని, చిన్నారి త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో కోలుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కాకా కామేశ్వరి, జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, మండల పార్టీ అధ్యక్షులు అకుల వెంకట రామారావు, వెంకటేష్ చింతూరు జెడ్పీటీసీ చిచ్చడి మురళి, చింతూరు ఎంపీపీ అమల, మండల పార్టీ అధ్యక్షులు వై. రామలింగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కురినాల బుజ్జి, గుండాల ఎంపీటీసీ రామ్ రెడ్డి, అంజలి, చింతూరు సర్పంచ్ కారం కన్నారావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రేవతి, మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, మండల యూత్ ప్రెసిడెంట్ తోట శశికుమార్, మండల కార్యదర్శి నరసింహారావు తదితర ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకంపై గరికపాటి నరసింహారావు అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా కర్నూలు జిల్లా బీఎస్పీ

**మార్చి 22 ( ప్రజాజ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ):**మధ్యాహ్నం భోజనం పథకం ఏ ముఖ్యమంత్రి వారి సొంత డబ్బులతో పెట్టడం లేదు ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీలు చెల్లిస్తున్నటువంటి పన్నులు ద్వారా పెడుతున్నారు దీన్ని గమనించాలి. ఇకపోతే గరికపాటి నరసింహారావు లాంటివారు ఎటువంటి వస్తువులు కొనుగోలు చేయకుండా వారి కడుపు నిండుతుంది. కాబట్టి వారికి మధ్యాహ్నం భోజనం పథకం విలువ తెలియదు. బహుజనల పన్నుల మీదనే వారి జీవితాలు సాగుతున్నాయి. కాబట్టి ఇలాంటి కల్లిబుల్లి మాటలు మాట్లాడుకోకుండా నీ ప్రవచనలు నీవు చెప్పుకుంటే సరిపోతుందని కర్నూలు జిల్లా అధ్యక్షులు గుదిపి సామేలు తీవ్రంగా ఖండించారు.?మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేయాలంటూ ఆధ్యాత్మిక ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు చేసిన వ్యంగ్య పూరిత వ్యాఖ్యలను బహుజన్ సమాజ్ పార్టీ,కర్నూలు జిల్లా విభాగం తీవ్రంగా ఖండిస్తోంది. పేద విద్యార్థుల ఆకలిని అవహేళన చేసేలా మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనం. ఎందుకంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు చదువుకుంటే జ్ఞానవంతులవుతారు వారి వల్ల మేము చెప్పే తప్పుడు మాటలు ఖండిస్తారని భయం పుట్టి ఇలాంటి మాటలు ప్రవచనాలాలో కలిపి చెప్పడం చాలా బాధాకరం. అందుకే ఇప్పటికైనా ఎస్సీ ఎస్టీ బీసీ హిందూ ప్రజలు మనకు ఉన్నటువంటి మధ్యాహ్నం భోజనం పథకం



మీద అవహేళనగా మాట్లాడినటువంటి గరికపాటి గారిని ఇప్పటికైనా ఆయన యొక్క ఆలోచన విధానాన్ని అర్థం చేసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీగా మేము హెచ్చరిక చేస్తున్నాం.?ఈ సందర్భంగా బీఎస్పీ కర్నూలు జిల్లా అధ్యక్షులు పేర్కొన్న ముఖ్యాంశాలు, ?పేదరికంపై అవగాహన లేమి దేశంలో లక్షలాది మంది దళిత, బహుజన, మైనారిటీ విద్యార్థులు మధ్యాహ్న భోజనంపైనే ఆధారపడి బడికి వస్తున్నారు. ఆకలితో ఉన్న విద్యార్థికి అక్షరం అబ్బదు అన్న కనీస స్పృహ లేకుండా గరికపాటి మాట్లాడటం దురదృష్టకరం. రాజ్యాంగ విలువల ఉల్లంఘన,విద్య, పౌష్టికాహారం అనేది ఈ దేశ పౌరుల ప్రాథమిక హక్కు. మధ్యాహ్న భోజన పథకం వల్ల బడి మానేసే పిల్లల శాతం (డ్రాపౌట్ రేట్ ) తగ్గడమే కాకుండా, పేద బిడ్డల ఆరోగ్యం మెరుగుపడింది. దీన్ని రద్దు చేయమనడం అంటే బడుగు బలహీన వర్గాలను మళ్ళీ అక్షరాస్యతకు దూరం చేయడమే?

**వ్యంగ్యం వద్దు** – వాస్తవం తెలుసుకో పట్టువస్త్రాలు, పీఠాలు, సన్మానాల మధ్య గడిపే గరికపాటికి రెక్కాడితే గాని డొక్కాడని సామాన్యుల కష్టం ఏం తెలుస్తుంది ఆధ్యాత్మికత అంటే తోటి మనిషి ఆకలిని అర్థం చేసుకోవడం, కానీ ఇలా అవహేళన చేయడం కాదు.బేషరతుగా క్షమాపణ చెప్పాలి,గరికపాటి వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, విద్యార్థి లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో కర్నూలు జిల్లా వ్యాప్తంగా బహుజన విద్యార్థి సంఘాలతో కలిసి బివిస్పీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతుంది?ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత పటిష్టం చేసి, మెరుగైన ఆహారం అందించాలే తప్ప, ఇలాంటి వారి మాటలు విని పథకాన్ని నిర్వీర్యం చేయకూడదని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తోంది అని అన్నారు.

# గుమ్మనూరు బ్రదర్స్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన:గుమ్మనూరు శ్రీనివాసులు





**గుంతకల్లు మార్చి 22 (ప్రజా జ్యోతి):** పట్టణంలో మార్కెట్ యార్డ్ నందు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచనలతో గుమ్మనూరు బ్రదర్స్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ సూరి, చిన్న, నాయ గణేష్, శ్రీనాథ్, లొడ్డ దాదు, సూరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతల ఎం సి బి టీమ్ విజేతలకు మొదటి బహుమతి గా 50,000/- రూపాయలు, రెండవ బహుమతి గా 25,000/- ఇచ్చిన ప్రకాష్ రెడ్డి విజేతలకు ఆదివారం ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గుమ్మనూరు శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సమానమని, గెలుపు కోసం క్రీడాకారులు నిరంతరం శ్రమించాలిని అన్నారు. ఈ కార్యక్రమంలో ఛాయపురం చంద్ర, ప్రకాష్ రెడ్డి,బండారు శివ,రాయల్ వెంకటేష్, మాత్ర నాయక్, బెస్త శివశంకర్, రాము స్వామి, వెంకటేశులు, వాల్మీకి సతీష్ తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్, సూరి,చిన్న, కూటమి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోగులమ్మ జాతర.. భారీ అన్న సమారాధన

### అధిక సంఖ్యలో భక్తులు తీర్థ ప్రసాద స్వీకరణ



**పోడూరు, ( ప్రజా జ్యోతి ), – మార్చి–22 :** పోడూరు మండలం కవిటం గ్రామంలో వేంచేసియున్న భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి.. మహిమ మా తల్లి శ్రీ గోగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శనివారం ఉదయం వేద పండితులు అభిషేకాలు, కుంకుమ పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు. వీధి దీపాలు పుష్పాలంకరణతో ఆలయ ప్రాంగణం ఆకర్షణీంగా నిలిచింది. శనివారం సాయంత్రం ఆర్కెస్ట్రా నిర్వహించారు. 22న సాయంత్రం మహా అన్నసమారాధన నిర్వహించనున్నారు. యావన్మంది భక్తులు కుటుంబసమేతంగా విచ్చేసి అమ్మ వారి అన్నప్రసాదములు స్వీకరించాలని, ఈ అన్నసమారాధనకు విరాళాలు ఇచ్చుదాతలు ఆలయ కమిటి భైరెత్తి వేంకటేశ్వర శ్రీనివాస్ 9490983855, పైపూరి బాల వెంకట సత్యనారాయణ 9908407561 నంబర్లకు సంప్రదించాలని కోరారు. భైరెత్తి వేంకటేశ్వరశ్రీనివాస్ (ప్రెసిడెంట్), పైపూరి కాశీ విశ్వేశ్వరరావు(వైస్ ప్రెసిడెంట్),పైపూరి బాలవెంకటసత్యన్నారాయుడు (సెక్రటరీ),పోలిగెట్టె హరికృష్ణ (జాయింట్ సెక్రటరీ),పోనిశెట్టు హనుమంత్ (ట్రెజరర్),పోలిశెట్టి కోటేశ్వరరావు, పోలిశెట్టి శ్రీనివాసు, పోలిశెట్టి శంకర్రావు. పై పూరి త్రినాథ నా గ్ట?ంవరరావు, సంగడి పో సంతోష్ కుమార్,చైత్తి ఎల్లాప్రసాద్ కుమార్ తదితల్లి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఎస్సీ కాలనీ చంద్రుని పేట లో నీటి సమస్యలని పరిష్కరించిన సర్పంచ్ బైరి విజయలక్ష్మీ బ్రహ్మాం..



**రుద్రవరం మార్చి 22 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండల కేంద్రం రుద్రవరంలోని ఎస్సీ కాలనీ, చంద్రుడు పేటలో త్రాగునీటి సమస్యను పరిష్కరించినట్లు రుద్రవరం మేజర్ పంచాయతీ సర్పంచ్బైరి విజయలక్ష్మిబ్రహ్మాం తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూగ్రామంలో ప్రజలకు నీటి సమస్య ఉన్నదని తెలుసుకొని క్రొత్త బోర్ వేయించి మోటర్, పైపులనీ స్టార్టర్ నికొనుగోలు చేసి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామం ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతున్నామన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం వీధిలైట్లు, ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నామన్నారు. ఈ పనులన్నీ గ్రామ పంచాయతీ కార్యదర్శివడ్డే రామకృష్ణ పర్యవేక్షణలో చేయించడం జరిగిందన్నారు.

# బిజెపి శ్రేణులు నాయకత్వ నైపుణ్యం పెంపొందించుకోవాలి.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మార్చి 22.** :బిజెపి శ్రేణులు నాయకత్వ నైపుణ్యం పెంపొందించుకోవాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్ పేర్కొన్నారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ -- 2026 కార్యక్రమం స్థానిక క్షత్రియ కల్యాణ మండపం నందు రెండు రోజుల పాటు బిజెపి పట్టణ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రశిక్షణ కార్యక్రమలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ ప్రశిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, శ్రీమతి ముళ్లపూడి రేణుక, నార్ని తాతాజీ,అల్లూరి సాయి రాజు,తోట గంగారాజు, దత్తు ప్రసాద్ పాల్గొని తమ విలువైన ప్రసంగాలతో కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన శిక్షణలో పార్టీ సిద్ధాంతాలు, పార్టీ చరిత్ర, సంస్థాగత నిర్మాణం, బూత్ నిర్వహణ, ప్రజలతో సత్సంబంధాలు , కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం, నాయకత్వ నైపుణ్యాలు వంటి ముఖ్య అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం, సేవా భావం మరియు పార్టీ సిద్ధాంతాల పట్ల మరింత నిబద్ధత పెరిగిందని పలువురు నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.పాలకొల్లు పట్టణంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఈ ప్రశిక్షణ కార్యక్రమం బలమైన పునాది వేసిందని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉన్నమట్ల ఖబర్ది రావూరి సుధ జక్కంపూడి కుమార్ అల్లూరి పద్మవర్మ యర్రంశెట్టి పద్మారావు ,కొల్లి నరసింహమూర్తి,గవర పవన్ వేరుకొండ దుర్గాప్రసాద్, బోడ కనకరాజు,నాలం బాబీ, చెరుకూరి శ్రీనివాస్, పులకడం కీర్తి చంద్,శ్యామల గౌరీ, ఇస్సాకు నాగలక్ష్మి ,బైలా శ్రీధర్ కొరాడ సూరిబాబు పలివెల భాస్కర్,బేతిరెడ్డి మల్లికార్జునెడ్డి పడవల ఉమా శ్రీనివాస్, పసుపులేటి నందబాబు,చేగొండి బాబి,వర్దినీడి సత్యనారాయణ బెల్లంకొండ నరసింహారావు,పవన్, తదితరులు పాల్గొన్నారు.

# మన గ్రామదేవతలు ఎలా వెలిశారు..

## మనం రకరకాల పేర్లతో పిలిచే గ్రామదేవతల నామ విశేషాలేమిటి....

### గ్రామదేవతా వ్యవస్థ.....

**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 22 :** గ్రామాలలో వెలిసే దేవత దేవుళ్ళను ముఖ్యముగా స్త్రీ దేవతా రూపాలను గ్రామదేవతలని అంటారు. సంప్రదాయాలను అనుసరించి గ్రామ రక్షణగా ఈ దేవతలను ఊరి పొలిమేరలలో ఏర్పాటు చేసేవారు. ప్రాచీన కాలములో మానవుడు ఎంతో తెలివైనవాడు, ఇంట్లోవున్న చిన్నా, పెద్దా, ఆడా, మగా – అందరూ దేవీనవరాత్రుల కాలములో ఎక్కడోవున్న మధుర మీనాక్షమ్మ వద్దకో, కంచి కామాక్షమ్మ దగ్గరికో, బెజవాడ కనకదుర్గమ్మ చెంతకో వెళ్ళాలంటే కుదరకపోవచ్చు. ఒక్కోక్కప్పుడు సొమ్మున్నా వెళ్ళే వీలుండక పోవచ్చు. వీలుచిక్కినా అందరికీ ఒకేసారి వెళ్ళడము సాధ్యపడకపోవచ్చు. ఇలాంటి సందర్భాలలో అలాంటి వాళ్ళు అమ్మ దర్శనానికి వెళ్ళలేక పోయామే అని నిరాశ పొందకుండా వుండేందుకు ఎక్కడో వున్న తల్లిని ఇక్కడే దర్శించు కొన్నామనే తృప్తిని పొందేందుకు గ్రామదేవత వ్యవస్థని ఏర్పాటు చేసారు పెద్దలు.

ఈ దేవతా ప్రతిష్ఠ గొప్ప విద్వాంసులైన వేద, స్మార్త, ఆగమ శాస్త్ర పండితుల చేతనే జరుగుతుంది. ఎవరికి నిజమైన భక్తి ప్రపత్తులతో పాటు అర్చకునిగా వుండే తీరిక, ఓపిక వుంటాయో అలాంటి వారిని వారికోరిక మేరకు అర్చకులుగా నియమించారు పూర్వీకులు. అప్పటినుంచి ఆ అర్చకుని వంశము వాళ్ళే ఆ గుడి బాధ్యతలను నిర్వహిస్తూ వస్తున్నారు. దేవతా విగ్రహప్రతిష్ఠ శాస్త్రీయంగా నిర్వహించబడింది కాబట్టి, ఆ దేవతల కింద బీజాక్షరాలున్న యంత్రము సరైన మూహూర్తములోనే వేయబడింది కాబట్టి గ్రామదేవతలంతా శక్తివున్న దేవతలే అవుతారు–భక్తుల కోర్కెలు తీర్చగలవారవుతారు. అయితే ప్రతి సంవత్సరము ఆలయప్రతిష్ఠ జరిగిన ఆ నెల, ఆ తిథినాడు కచ్చితముగా విద్వాంసులను పిలిచి పవిత్రోత్సవాన్ని చేయించాల్సిందే. అలా చేయడమువలన అమ్మకి మన ద్వారా ఏదైనా అపవిత్రత కలిగివుంటే తొలగుతుంది.




**గ్రామదేవతల ఆవిర్భావము:**పంచభూతాలు అనగా గాలి, నీరు, అగ్ని, భూమి, ఆకాశము కారణముగానే ఈ ప్రపంచము ఏర్పడినది. అందుకని ఈ పంచ భూతాలకి ప్రతీకలుగా ఐదుగురు గ్రామదేవతలను ఏర్పాటు చేసారు తొలి దశలో.

పృధ్వీ దేవత: పృధ్వీ అంటే నేల, ఇది పంటకి ఆధారము, కుంకుల్లు బాగా పండే ప్రాంతములో ప్రతిష్టించిన పృధ్వినీ దేవతను కుంకుళ్ళమ్మ అన్నారు. గోగులు బాగా పూచే ప్రాంతములో ఆ గోంగూర, గోగునార. ఇవే వారి జీవన ఆధారము కాబట్టి ఆపేరుతో గోగులమ్మని యేర్పాటు చేసారు. జొన్నలు పండేచోట జొన్నాళమ్మ అని, నూకలు అంటే వరి పండే ప్రాంతాలలో నూకాళమ్మ అని పిలుచుకున్నారు. మొదటిసారిగా పండిన పంటను ఆతల్లికే నివేదన చేయడము, అర్చకునిగా వున్నవానికి అందరూ ఆ పంటను యిస్తూవుండడము, దాన్నే సొమ్ముగా మార్చుకొని అతడు జీవించడము. ఇలా సాగుతూ వుండేదీ వ్యవస్థ. పంట వేసేటప్పు డుకూడా ఈ తల్లిని ఆరాదిస్తేగాని చేనుకి వెల్తూండేవారు కాదు. అన్నాన్ని పెట్టే తల్లి కాబట్టి అన్నమ్మ అని కూడా ఒక దేవత వుంది. ఇక పంటలన్నీ చేతికందాక సుఖసంతోషాలతో జాతర చేస్తూండేవారు. అదే ఇప్పటికీ అనేక గ్రామాలలో కొనసాగూతూండడం జరుగుతూ ఉన్నది.

జల దేవత:జలానికి సంభందించిన తల్లి గంగమ్మ -- గంగానమ్మ.

ఈ తల్లి భూమి మీద కాక భూమిలోపల ఎంతో లోతుగా వుంటుంది. గుడి ఎత్తుగా కట్టినా తల్లిని చూడాలంటే మెట్లుదిగి కిందికి వెళ్ళ వలసి ఉంటుంది.

అగ్ని దేవత:మూడవది తేజస్సు(అగ్ని). పగటిపూట తేజస్సునిచ్చే సూర్యునికి ప్రతీకగా సూరమ్మనూ, రాత్రిపూట తేజస్సు నిచ్చే చంద్రునికి ప్రతీకగా పున్నమ్మ నీ దేవతలుగా చేసారు. సూరమ్మను ప్రతీ అమావాస్యనాడు, పున్నమ్మను ప్రతీ పౌర్ణమినాడు పూజించే విదముగా ఏర్పాటు చేసుకొని తమ కులవృత్తిని ఆరోజు మానేయడం చేసేవారు. ఇక అమ్మకి కుడి కన్ను సూర్యుడుగానూ ఎడమ కన్ను చంద్రుడిగాను ఆతల్లికి పెట్టిన పేరు ఇరుకళమ్మ (సూర్య,చంద్రుల కల వున్న అమ్మ).

వాయు దేవత:నాలుగవది వాయువు కరువలి అంటే పెద్ద గాలి. కొండ ప్రాంతములో వుండేవారికి విపరీతమైన కొండగాలి వీచినప్పుడు ఏ ఉపద్రవము ఉండకుండా రక్షించేందుకు కరువలమ్మను యేర్పాటు చేసుకున్నారు.

ఆకాశ దేవత:ఐదవది ఆకాశము ఎత్తులో వున్నందున కొండమ్మ ను ఆకాశ దైవానికి ప్రతీకగా తీసుకున్నారు. పిడుగులు, మెరుపులు, గాలివాన. ఇలాంటి వాటి నుండి రక్షించేందుకు ఈ తల్లిని యేర్పాటు చేసుకున్నారు.

గ్రామదేవతా నామ విశేషాలు...మనం రకరకాల పేర్లతో పిలిచే ప్రతి గ్రామదేవత పేరు వెనుక ఒక పరమార్థం ఉంది......

వూరిని విడిచి పొరుగూరు వెళ్ళే వ్యక్తుల రాకపోకల్ని గమనిస్తూ వూరి పొలిమేరలో వుండేతల్లి పొలిమేరమ్మ క్రమముగా పోలేరమ్మ అయింది.

'ఎల్ల' అంటే సరిహద్దు అని అర్ధము అందుకే 'ఎల్లమ్మ' కూడా ఈ పనిని చేసేదన్నమాట.

ఒక వ్యక్తికి జీవన భృతి కలిగించి పోసించే తల్లి 'పోచంఅమ్మ=పోచమ్మ' అన్నమాట. ఎల్లమ్మ తల్లి తన భక్తులకి ఎటువంటి వ్యాధులు రాకుండా నివారించేదైతే, పోచమ్మ పోషణ కలిగిస్తుంది.

ప్రతి వ్యక్తికీ ఇంతకాలము జీవించాలనే ఓ కట్ట (అవధి) ఏదుందో ఆ కట్టని మేయగల (ఆ అవధినించి రక్షించగల) అమ్మే 'కట్టమేయంఅమ్మ=కట్టమేసెయమ్మ కాలక్రమములో కట్టమైసమ్మ అయింది.

స్వచ్ఛమైన అమ్మ అనే అర్ధములో అచ్చ (స్వచ్ఛమని)సుంఅచ్చ=స్వచ్ఛ అనే రెండు పదాలు కలిపి అచ్చమ్మగా అయ్యింది.

సాధారణముగా 15 వూళ్ళకో దేవత వుంటుంది. 'మా వూళ్ళన్నింటికీ అమ్మ' అనే అర్ధములో ఆమెను మావూళ్ళమ్మ అని పిలుస్తూంటే క్రమముగా అది మావుళ్ళమ్మ' అయింది.

ప్రజల మనసులో పుట్టి ఏ కోర్కైనా మంచిదో కాదో తానే నిర్ణయించి కోరిన కోర్కెని తీర్చే బాధ్యతని స్వీకరంచి భక్తులకు అండగా నిలిచే తల్లి తలుపులమ్మ.

తలపు అంటే ఆలోచన వాటిని తీర్చే తల్లి తలపులమ్మ క్రమముగా ఈమె 'తలుపులమ్మ'గా మారింది.

ఇంట్లో నుండి బయటికి వెల్లేటపుడు తల్లికి లేదా భార్యకి ఎలా చెప్తామో అలాగే ఆ తల్లిని ప్రార్థించి వెళ్ళడం చేస్తారు.

శంకరునితో కలసి అర్దనారీశ్వర రూపముతో అమ్మవారుండేది. ఆకారణముగా శంకరుని మెడమీద (గళము) మచ్చ (అంకం) కారణముగా అంకగళమ్మ, అంకాళమ్మ గా మారిపోయింది.

పొలిమేరలో వుండే మరొక తల్లి శీతలాంబ. ఈమె చేతుల్లో చీపురు, చేట ఉంటాయి. తన గ్రామములోని ప్రజలకు వ్యాదులను కలిగించే క్రిమి కీటకాలని, భయాన్ని కలిగించే భూత ప్రేత పిచాచ గణాలను గ్రామములోనికి రాకుండా వూడ్చి చేటలోకి ఎత్తి పారబోసేది ఈదేవతే.

పాములు బాగా సంచరించే చోటులో వుండే దేవత తల్లి పుట్టమ్మ ఈమె గుడిలో అనేక పుట్టలుంటాయి. అక్కడే సుబ్రహ్మణ్య షష్టికి అందరూ పుట్టలో పాలు పోస్తారు. ఈ తల్లికే 'నాగేశ్వరమ్మ' అని కూడా అంటారు. పాముంఅమ్మ=పాపమ్మ అవుతుంది కాబట్టి ఈ తల్లికి పాపమ్మ అని కూడా అంటారు. సుబ్రహ్మణ్యేశ్వరుడు పేరుమీదే 'సుబ్బంఅమ్మ=సుబ్బమ్మ కూడా దైవముగా ఉంది.

బతుకుకి కావలసిన వర్షాన్ని పంటనీ ఇచ్చే తల్లి బతుకమ్మ.

గ్రామప్రజల మంచిని చూసే (కనే) అమ్మ కన్నమ్మగా ఎప్పుడూ సత్యాన్ని (నిదర్శనాలని) చూస్తూవుండే తల్లి సత్యంఅమ్మ= సత్తెమ్మ.

అలాగే పుల్ల (వికసించిన కళ్ళున్న)అమ్మ పుల్లమ్మ. ప్రతి విషయాన్ని ఎంతో శ్రద్ధగా పరిశీలించి చూస్తుంది కాబట్టి ఆమె పుల్లమ్మ అయ్యింది.

ఇక ప్రతి శుభకార్యానికి నైవేద్యాన్ని అర్పించుకొనే చోటవున్న తల్లి అర్పణంఅమ్మ = అర్పణలమ్మ క్రమముగా అప్పలమ్మ అయినది.

బెల్లము బాగా వున్న ప్రాంతాలలో ఈ తల్లికి అప్పాలు బాగా ఇష్టమంటూ భావించే భక్తులు అప్పాలంఅమ్మ= అప్పలమ్మ అన్నారు.

అమ్మవార్ల వూరేగింపులో అన్నిటికన్న చిన్నది బాలా త్రిపుర సుందరి విగ్రహానికి సమమైన వుజ్జీ అయినదీ పెంటి (బాల)ంఅమ్మ= పెంటమ్మ.

భోజనాన్ని అందించగల తల్లి అనే అర్ధములో బోనముల (భోజనమనే పదానికి విక్రుతి)ంఅమ్మ= బోనాలమ్మ.

అయ్య అయిన శంకరునికి అమ్మ (భార్య) కాబట్టి ఈమెను 'అయ్యమ్మ' అని కూడా కొన్ని చోట్ల పిలుస్తారు.

లలితాంబ, భండాసురుణ్ణి చంపేందుకు గుర్రాలమీద కూర్చొన్న స్త్రీ సైనికుల సైన్యముతో వెళ్ళినది కాబట్టి గుర్రాలంఅమ్మ= గుర్రాలమ్మ అయినది.

ఊరు పేరుని బట్టి పిల్చుకొనే దేవతలు కొందరున్నారు. సోమప్రోలుంఅంబ='సోమపోలమాంబ' అన్నారు. సోమప్రోలు అనే గ్రామము ఉత్తరాంధ్ర శ్రీకాకుళం జిల్లాలోని సోంపేట..

సర్వేజనా సుఖినో భవంతు.

# ఆళ్లగడ్డ కౌన్సిలర్లకు మాజీ ఎమ్మెల్యే గంగుల నాని ఆత్మీయ సన్మానం



**ఆళ్లగడ్డ మార్చి 22 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ మున్సిపల్ కౌన్సిలర్ల ఐదేళ్ల పదవీకాలం మార్చి 17తో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తిస్తూ... వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి, (నాని) ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం, అలాగే ఫేర్‌వెల్ పార్టీ ఘనంగా జరిగాయి...గత రెండేళ్ల క్రితం రాష్ట్రంలో ప్రభుత్వం మారినా, ఎన్నో ఒత్తిళ్లు, ఎదురైనా... ఆళ్లగడ్డలో ఏ ఒక్క కౌన్సిలర్ కూడా పార్టీ మారలేదు. వైఎస్సార్సీపీ వెంటే ధైర్యంగా నిలబడటం పట్ల మాజీ ఎమ్మెల్యే నాని హర్షం వ్యక్తం చేశారు.ఇతర ప్రాంతాల్లో స్వలాభం కోసం కౌన్సిలర్లు పార్టీలు మారి, ఏకంగా మున్సిపల్ చైర్మన్లనే మార్చేసిన సంఘటనలను ఆయన గుర్తుచేశారు. కానీ, ఆళ్లగడ్డలో మాత్రం నాయకులు పార్టీని నమ్ముకుని అండగా నిలబడి పదవీకాలాన్ని పూర్తి చేయడం గర్వకారణమన్నారు.గత ఐదేళ్లుగా కౌన్సిలర్లు చేసిన అద్భుతమైన కృషికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో, రాబోయే మున్సిపల్ ఎన్నికలకు కూడా శ్రేణులంతా సమరశంఖం పూరించాలని గంగుల నాని పిలుపునిచ్చారు..

# ఆళ్లగడ్డ మున్సిపల్ కౌన్సిలర్లకు గంగుల నాని గారి ఆత్మీయ సన్మానం.





**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి మార్చి 22(జి.మదుసుదన్ రెడ్డి రిపోర్టర్ ) :** ఆళ్లగడ్డ మున్సిపల్ కౌన్సిలర్ల ఐదేళ్ల పదవీకాలం మార్చి 17తో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తిస్తూ వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే శ్రీ గంగుల బ్రిజేంద్రారెడ్డి గారి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం, అలాగే ఫేర్‌వెల్ పార్టీ ఘనంగా జరిగాయి...గత ఐదేళ్లలో కౌన్సిలర్లు చేసిన అద్భుతమైన కృషికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో, రాబోయే మున్సిపల్ ఎన్నికలకు కూడా శ్రేణులంతా సమరశంఖం పూరించాలని గంగుల బ్రిజేంద్రారెడ్డి గారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైసీపి రాష్ట్ర ప్రధాన కార్యధర్షి భూమా కిషోర్ రెడ్డి విజయా పాలడైరి యస్ వి జగన్ మోహన్ రెడ్డి వైసీపి నాయకు తదితరులు పాల్గోన్నారు

# వేమవరంలో అంగరంగ వైభవంగా కాకినాడ జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు దాడిశెట్టి రాజా జన్మదిన వేడుకలు





**కాకినాడ జిల్లా మార్చి 22( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ :** మాజీ మంత్రివర్యులు కాకినాడ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు దాడిశెట్టి రాజా గారి జన్మదిన వేడుకలు తొండంగి మండలం వేమవరం గ్రామంలో ఎంతో ఘనంగా నిర్వహించారు తమ నాయకుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గ్రామంలో భారీ అన్నదానం ఏర్పాటు చేసి కార్యకర్తలు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కేక్ ని కట్ చేసి రానున్న రోజుల్లో ఎలక్షన్లో దాడిశెట్టి రాజా గారిని గెలిపించి పూర్వ వైభవం తీసుకురావాలని ప్రతి కార్యకర్త ఆ దిశగా ప్రయాణం చేయాలని వేమవరంలో అభిమానులు నాయకులు కు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నేమాల బాబురావు మారేడు కృష్ణ నేమాల దేవుడు నేమాల గోవిందు, తాటిపర్తి రాజబాబు, యనమల లోవరాజు, నేమాల శ్రీను, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# పెద్దవంగలి గ్రామంలో టీడీపీ నాయకుడికి ఘన నివాళి



**చాగలమర్రి , మార్చి 22( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి మండలం పెద్ద వంగలి గ్రామం టిడిపి నాయకులు నాగేంద్ర తండ్రి పోతినేని నాగిరెడ్డి (83) అనారోగ్య కారణంగా మరణించారు. ఆయన మృతదేహానికి నంద్యాల పార్లమెంట్ బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో టిడిపి నాయకుడు బీసీ సంఘం అధ్యక్షులు టైలర్ భాష, ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు కసినేని ఓబులేసు, సుబ్రహ్మణ్యం, సూర్యుడు తదితరులు పాల్గొన్నారు.

# కుంధాలపల్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గన్నవరపు



**పి.గన్నవరం మార్చి 22 (ప్రజా జ్యోతి రిపోర్టర్)**డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం కుంధాలపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంతో మృతి చెందిన కాట్రు శ్రీనివాసు కుటుంబాన్ని పి.గన్నవరం నియోజకవర్గ కో.ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు నేడు వారి స్వగ్రుహంలో పరామర్శించడం జరిగింది.ఈయన వెంట మండల వైసీపీ అధ్యక్షులు యన్నాబత్తుల ఆనంద్, చిన్నం నాగరాజు,కాట్రు వెంకటేశ్వరరావు లు తదితరులు ఉన్నారు .ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు చాలా దురదృష్టకరమైనవని, ఇలాంటి ఘటనలు భవిష్యత్తు లో జరుగకుండా చూడాలని ఉన్నత అధికారులకు సూచించారు.

## బాసర ఆర్జీయూకేటీ విద్యార్థులకు సెలవులు

**నిర్మల్ :** జిల్లాలోని బాసరలో ఉన్న ఆర్జీయూకేటీ -బాసర , పీయూసీ-1, ఇ-1, ఇ-2 విద్యార్థులకు ఆర్జీయూకేటీ అకడమిక్ విభాగం సెలవులను ప్రకటించింది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. యూనివర్సిటీలో చదువుతున్న పీయూసీ-1 , ఇ-1 ,ఇ-2 విద్యార్థులకు ఈ నెల 23 నుంచి సెలవులు ప్రకటిస్తున్నట్లు అకడమిక్ అండ్ ప్లానింగ్ అసోసియేట్ డీన్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల విద్యా క్యాలెండర్‌కు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. తరగతులు తిరిగి ఎప్పుడు ప్రారంభమవుతాయనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని వివరించారు. ?విద్యార్థులు ఈ విరామ సమయాన్ని వృధా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. తదుపరి ఆదేశాల కోసం యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్ లేదా సమాచార మాధ్యమాలలో చూసుకోవాలని సూచించారు.

## 31 న గోదావరిఖనిలో
## సాయంత్రం వేలాది మందితో శోభయాత్ర

**కోల్ సిటీ :** హనుమాన్ జయంతి సందర్భంగా ఈనెల 31న గోదావరిఖనిలో పెద్ద ఎత్తున తలపెట్టిన వీర హనుమాన్ విజయ యాత్ర కు ఇంటికొకరు వేలాదిగా తరలి రావాలని వీహెచ్పీ కార్యదర్శి అయోధ్య రవీందర్ తెలిపారు. గోదావరిఖని శ్రీ కోదండ రామాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ గట్ల రమేష్, ఆలయ ఈవో ఎం.శంకరయ్యతో కలిసి ఆదివారం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31న సాయంత్రం 6 గంటలకు నగరంలో జరిగే వీర హనుమాన్ శోభాయాత్రకు హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. శ్రీ కోదండ రామాలయం నుంచి మారుతీ నగర్ హనుమాన్ దేవాలయం వరకు ర్యాలీ సాగుతుందనీ, పార్టీలకు అతీతంగా హిందూ సంఘటన శక్తిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. హిందూ ధర్మం పరిరక్షణ కోసం యువత బాధ్యతగా ఈ ర్యాలీలో పాల్గొని హిందూ సంఘటిత శక్తిని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నగర కార్యదర్శి మునిగాల సంపత్, కౌటం సతీశ్, దాసరి విజయ్, అర్చకులు శశిధర చార్యులు, ఆడిగొప్పుల రాజు, భజరంగ్ దళ్ కన్వీనర్ సంపత్ యాదవ్, కన్వీనర్ దిగంబర్, మ్యాడగోని అరవింద్, ఆరెల్లి జలంధర్, సురేష్ భవాని, శ్రావణ్, లింగన్న, సురేశ్, ఆలయ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ తోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ప్రైవేటు బిల్లును ఆమోదించాలి..
## మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**గంగాధర :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు ఆధ్వర్యంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టే ప్రైవేటు బిల్లును ప్రభుత్వం ఆమోదించాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ మోసం చేసేలా ఉందని ఎద్దేవా చేశారు. గంగాధర మండలంలోని మధురానగర్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏ వర్గానికి అనుకూలంగా లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం కరువుతో అల్లాడిందని, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాడని గుర్తు చేశారు. ప్రజలకు న్యాయం చేకూరేలా నాటి కేసీఆర్ బడ్జెట్ ఉంటే, ప్రజలను మోసం చేసేలా రేవంత్ రెడ్డి బడ్జెట్ ఉందని ఎద్దేవా చేశారు. బడ్జెట్లో

# బనగానపల్లె నియోజకవర్గంలో వైసీపీకి వరుస షాక్‌లు.

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపీలోకి బారీచేరికలు

తెలుగుదేశం పార్టీలోకి క్యూ కడుతున్న స్థానిక వైసిపి క్యాడర్,

నిన్న పార్టీలో చేరిన పలుకూరు వైసిపి నేతలు.. నేడు అదే బాటలో ఎనకండ్ల గ్రామ వైసీపీ క్యాడర్

చంద్రబాబు నాయకత్వంలో అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధితో ముందుకు సాగుతున్న ఆంధ్రప్రదేశ్

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లెలో అభివృద్ధి పరుగులులి

రాష్ట్రంలోనే బనగానపల్లెను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న మంత్రిలి

అభివృద్ధిని చేతల్లో చేసి చూపించే నాయకుడికి అండగా నిలుస్తున్న నియోజకవర్గ ప్రజలు

**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 22**

కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన సుపరిపాలన వైసీపీ క్యాడర్ ను తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షిస్తుంది.. గత కొద్ది కాలంగా బనగానపల్లి నియో జకవర్గంలో వైసీపీ నేతలు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి క్యూ కడుతున్నారు.. నిన్న పలుకూరు గ్రామానికి చెందిన వైసీపీ నేతలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. తాజాగా నేడు ఎనకండ్ల గ్రామానికి చెందిన స్థానిక వైసిపి నేతలు టిడిపిలో చేరడం జరిగింది..నేడు బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ఎనకండ్ల గ్రామ వైసిపి నేతలు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా కోడూరు రామచంద్రారెడ్డి, బీసీ మద్దిలేటి రెడ్డి, కృష్ణారెడ్డి, పాపసాని గోపాల్ రెడ్డి, కోడూరు వెంకట సుబ్బారెడ్డి, ఆర్ రామేశ్వరరెడ్డి, బీసీ మధుసూధన్ రెడ్డి తదితరులకు తెలుగుదేశం జెండాను కప్పి, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది..నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి నచ్చి తాము తెలుగుదేశం పార్టీలోకి రావడానికి జరిగిందని నూతనంగా చేరిన నేతలు తెలిపారు.. ముఖ్యంగా గత 20 నెలల పాలనలో బనగానపల్లెలో కనివిని రీతిలో అభివృద్ధి జరుగుతుందని వారు సంతోషం వ్యక్తం చేశారు.. బనగానపల్లె ను రాష్ట్రానికి ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చేస్తున్న కృషి, తపన నచ్చి తామంతా తెలుగుదేశం పార్టీలోకి రావడం జరిగిందన్నారు..తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని గుర్తించి తమతో కలిసి నడవడానికి ముందుకు వచ్చిన నేతలకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అభినందనలు తెలిపారు.. కొత్తగా పార్టీలో చేరిన నేతలు గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో అంతా ఏకతాటి పైకి వచ్చి తెలుగుదేశం పార్టీ సత్తా చాటాలన్నారు.. కొత్తగా పార్టీలో చేరిన నేతలను కలుపుకొని ముందుకు సాగాలని పార్టీ సీనియర్ నేతలకు మంత్రి సూచించారు



# యువత సమావేశం లో వైయస్సార్సీపి జిల్లా సేవాదళం

**గోపవరం మార్చి 23 (ప్రజా జ్యోతి న్యూస్):** బద్వేల్ మండలం బయనపల్లె గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళం అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో యువతతో సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ యువ నాయకుడు మరియు రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి గారు హాజరై యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2019 నుండి 2024 వరకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు అమలు చేసిన సంక్షేమ పథకాలు పేద విద్యార్థులు, మహిళలు, వృద్ధులకు ఎంతో మేలు చేశాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవుతోందని విమర్శించారు.అలాగే వైఎస్ఆర్సిపి నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలపై ఒత్తిడులు ఉన్నప్పటికీ ఎలాంటి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా పార్టీకి అండగా నిలవాలని యువతకు పిలుపునిచ్చారు. “మీకు ఎలాంటి సమస్య వచ్చినా మీ వెంట నేను ఉంటాను” అంటూ దేవసాని ఆదిత్య రెడ్డి గారు భరోసా ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కృషి చేయాలని, 2029లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి, రవి కుమార్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




# నాలుగు రోజులైనా తగ్గని వద్దిరాల సుంకులమ్మ తిరునాళ్ల సందడి

భక్తులతో కిటకిటలాడుతున్న సుంకులమ్మ జాతర ప్రాంగణం

వైభవంగా కొనసాగుతున్న వద్దిరాల సుంకులమ్మ తిరునాళ్లు

జాతరలో సందడి చేస్తున్న భక్తులు, దుకాణాలతో కళకళలాడుతున్న ప్రాంగణం

సుంకులమ్మ తల్లి దర్శనానికి భారీగా తరలివస్తున్న భక్తులు





**మార్చి 22 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం :** మైలవరం మండలంలోని వద్దిరాల గ్రామంలో జరుగుతున్న శ్రీ సుంకులమ్మ తల్లి తిరునాళ్లు నాలుగు రోజులు గడిచినా భక్తుల రద్దీ ఏమాత్రం తగ్గడం లేదు. చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఆలయ ప్రాంగణం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జాతరలో వివిధ రకాల దుకాణాలు, ఆట వస్తువులు, పూజా సామగ్రి విక్రయాలు జరుగుతుండగా భక్తులు కొనుగోళ్లు చేస్తూ సందడి చేస్తున్నారు.తిరునాళ్ల సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. చిన్న పిల్లల కోసం ఆట వస్తువులు, మహిళల కోసం అలంకరణ వస్తువులు, పూజా సామగ్రి దుకాణాలు ఏర్పాటు చేయడంతో జాతర ప్రాంగణం సందడిగా మారింది.అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో క్యూ లైన్లలో నిలబడి ప్రార్థనలు చేస్తున్నారు. గ్రామస్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ తిరునాళ్లను విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

## హరీష్ రావు కృషివల్లే
## ఈ-ఆయిల్ ఫామ్ కర్మాగారం

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి శ్రావణ్ కుమార్

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**హుజురాబాద్ :** సిద్దిపేటలో ముఖ్యమంత్రి ప్రారంభించనున్న ఈ ఆయిల్ ఫామ్ అనేది మాజీ మంత్రి హరీష్ రావు కృషివల్లే నిర్మాణం జరిగిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పొనగంటి శ్రావణ్ కుమార్ అన్నారు. ఆయన విలేకరులతో ఆదివారం మాట్లాడారు. హరీష్ రావు కృషి ఫలితంగా ఏర్పాటైన ఆయిల్ ఫామ్ కర్మాగారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడమంటే అది ఏంటో ఆలోచించాలన్నారు. పామాయిల్ మొక్కలను పెంచేందుకు రైతులు ముందుకు రాకపోవడంతో స్వయంగా వారి వద్దకు వెళ్లి నేనున్నానంటూ హామీ ఇచ్చి పామాయిల్ సాగును చేయించారని గుర్తు చేశారు. పేద ప్రజల ఇండ్లు కూలగొట్టడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ 420 ప్రభుత్వాన్ని, పార్టీని బొంద పెట్టే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. కూలగొట్టడం, చెడగొట్టడం తప్ప ఈ ప్రభుత్వానికి నిర్మాణాలు గానీ, ఆవిష్కరణలు గానీ చేసే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే హామీలు నెరవేరుస్తామని, డబ్బాలు కొట్టిన ఈ చేతగాని ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిచిన అమలు చేయడం లేదని వాపోయారు.

## పెళ్లిళ్లకు, విహారయాత్రలకు అద్దెకు ఆర్టీసీ బస్సులు..
## కోరుట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ మనోహర్

**కోరుట్ల :** పెళ్లిళ్లకు, విహారయాత్రలకు, పుణ్యక్షేత్రాల సందర్శనకు అతి తక్కువ ధరలకే అద్దెకు ఆర్‌టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని కోరుట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ మనోహర్ పేర్కొన్నారు. ఆయన ఆదివారం మాట్లాడుతూ కోరుట్ల పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకొని క్షేమంగా వెళ్లి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం, సుఖవంతం, శుభప్రదమని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ ఆర్టీసీని ఆదరించి సంస్థ పురోగతికి సహకరించాలని కోరారు. ఆర్టీసీ అద్దె బస్సుల బుకింగ్ కోసం 9963961503, 9440485576 సెల్ నెంబర్ల లో సంప్రదించాలని డీఎం సూచించారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు తగిన కేటాయింపులు జరగలేదు..





ప్రభుత్వంపై ధ్వజమెత్తిన ఆయా సంఘాల ప్రతినిధులు
ఉప్పల్ బీసీ జేఏసీ నేత,టిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్

**ఉప్పల్ :**తెలంగాణ రాష్ట్ర 2026-2027బడ్జెట్ లో బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ వర్గాలకు తగిన ప్రాధాన్యత దక్కలేదని,ఇది ఆయా వర్గాలకు తీరని అన్యాయమని ఆయా వర్గాల ప్రతినిధులు తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ సంక్షేమ సంఘాల నాయకుల సమావేశం ఉప్పల్ నియోజకవర్గ బీసీ జేఏసీ నేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమా వేశంలో మాజీ కార్పొరేటర్లు ప్రభుదాస్, గోళ్ళూరి అంజయ్య,బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సాయిజెన్ శేఖర్,జల్లిమోహన్, హమాలి శ్రీనివాస్, కనకరాజ్ గౌడ్, నెమూరి మహేష్ గౌడ్,సాయి, ఝాన్సీ, కైలాసపతి ,మనోహర్, లక్ష్మీనారాయణ,వెంకటేష్ గౌడ్, నాగరాజు, సాగర్ వీరేందర్,పెద్దాపురం కుమార స్వామి, వంజరి ప్రవీణ్,జై కృష్ణ,సంపత్ చారి ,సుధాకర్ లంక దాసరి,బాలాజీ నాయక్,మోహన్ తదితర నాయకులు పాల్గొని మాట్లాడారు ..తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొత్తం రూ.3,24,234 కోట్ల బడ్జెట్లో 56శాతానికి పైగా ఉన్న బీసీలకు కేవలం రూ.12,511 కోట్లు,అంటే సుమారు 3.8శాతం మాత్రమే కేటాయించడం బీసీల గొంతుకోసినట్లేనని విమర్శించారు.బీసీలకు రిజర్వేషన్లు పెంచి వారి బ్రతుకులు మారుస్తామని చెప్పిన ప్రభుత్వం,వాటిని పెంచకపోగా తగ్గించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం చేసిందన్నారు.జనాభా ప్రాతిపది కన నిధులు కేటాయిస్తారని ఆశించినా, ఫలితం మాత్రం శూన్యంగా మారిందని అన్నారు.రాష్ట్రంలో సంపద సృష్టించేది, ఉత్పత్తి చేసేది బీసీలేనని,సగానికి పైగా పన్నులు కూడా బీసీలే చెల్లిస్తున్నారని పేర్కొన్నారు.అలాంటి వర్గానికి కేవలం 3.4శాతం నిధులు కేటాయించడం ఎలా న్యాయమని ప్రశ్నించారు."అప్పులేమో బీసీలకు సంపదేమో అగ్రవర్ణాలకా?"అని ఆవేదన వ్యక్తం చేశారు.గ్లోబలైజేషన్,లిబరలైజేషన్ తర్వాత యాంత్రీకరణ పెరగడంతో చేతివృత్తులు, కులవృత్తులు తీవ్రంగా దెబ్బతిన్నాయని,దీంతో బీసీ, ఎస్సీ,ఎస్టీ వర్గాల జీవనోపాధి సంక్షోభంలో పడిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని బీసీల కోసం కనీసం రూ40 వేల కోట్లు కేటాయించి తమ చిత్తశుద్ధిని నిరూపించాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ 2026-27 బడ్జెట్లో బీసీలకు తీరని అన్యాయం..

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్
రాష్ట్ర బడ్జెట్ రూ.3.24 లక్షల కోట్లు..బీసీలకు మాత్రం కేవలం రూ.12, 511 కోట్లు





**ఉప్పల్ :**ఉప్పల్ నియోజక వర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ బీసీ, ఎస్సీ,ఎస్టీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, రూ.3.24 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు కేవలం రూ.12,511 కోట్లను కేటాయించి బీసీలను తీవ్రమైన అన్యాయానికి గురి చేసిందని రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆవేదనను వ్యక్తం చేశారు. బీసీలకు ప్రతి సంవత్సరం రూ.20వేల కోట్లను కేటాయిస్తామని ఎన్నికల ముందు హామీనిచ్చి నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట తప్పి బీసీలను నట్టేట్ట ముంచిందని మండిపడ్డారు.శుక్రవారం అసెంబ్లీ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.3. 24 లక్షల కోట్ల బడ్జెట్ లో బీసీలకు కేవలం రూ.12,511కోట్లు మాత్రమే కేటాయించారని, ఇదెక్కడి సామాజిక న్యాయమని ఆయన ప్రశ్నించారు.జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు కేవలం ఇంత తక్కువ బడ్జెట్ ఏ మూలకు సరిపోతుందన్నారు.బీసీ సబ్ ప్లాన్,బీసీ డిక్లరేషన్,బీసీ కార్పొరేషన్ల ఊసే లేదని ఆగ్రహం చేశారు.ఎన్నికల ముందు ప్రజలకు 420హామీలను ఇచ్చి గద్దెనిక్కిన కాంగ్రెస్ ప్రభుత్వా నికి రేవంత్ రెడ్డికి వచ్చే ఎన్నికలలో కేవలం బీసీలే కాదు,నిరుద్యోగులు,మహిళలు, రైతులు, వృద్ధులు ,ప్రభుత్వ ఉద్యోగులు,రిటైర్డ్ అయిన ఉద్యోగులు అందరూ కలిసి కచ్చితంగా బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్,గొల్లూరి అంజయ్య,నేర్ధం భాస్కర్,మాజీ కౌన్సిలర్ కైలాసపతిగౌడ్, లక్ష్మీనారాయణ ,జల్లి మోహన్,నిరుద్యోగుల ఓయూ జేఏసీ కన్వీనర్ ఝాన్సీ,నియోజకవర్గం ఎస్సీ,ఎస్టీ ,బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల బ్రతుకులు చిందర వందర

తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి






**రాజేంద్రనగర్ :** మున్సిపల్ కార్మికుల బ్రతుకులు చిందర వందరగా మారాయని తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు.తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...రాజేంద్రనగర్ జోన్ పరిధిలోనీ అత్తాపూర్ సర్కిల్ పరిధిలో వట్టిపల్లి ప్రాంతంలోని పారిశుద్ధ్య కార్మికులు భవాని శ్రామిక మహిళా సంఘం డాకుర గ్రూపు2లో పేరు ఎస్.శంకరమ్మ శాస్త్రిపురం ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ ఉందని కార్మికులందరూ ఉదయం తొందరగా రావాలని గత 8వ తేదీన చెప్పడం జరిగిందన్నారు.అదే రోజు కార్మికురాలు ఉదయం నాలుగు గంటలకు బస్టాండుకు వచ్చి విధులకు వస్తున్న సమయంలో ఒక్కసారిగా శంషాబాద్ ప్రాంతం నుండి అతివేగంతో వచ్చిన కారు ఆమెని ఢీకొనడం జరిగింది.తోటి కార్మికులు శంకరమ్మ ను శంషాబాద్ లోని సన్ రైజ్ హాస్పిటల్ లో చేర్చడం జరిగింది.ప్రమాదం జరిగిందని శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ చెప్పినా కూడా అధికారులు పట్టించుకోలేదు.అధికారులు ఆదివారం వనంపల్లి జైపాల్ రెడ్డి కార్మికులను కలిసి కార్మికుల విషయాలు వారి సమస్యలు అడుగుతున్న సమయంలో శంకరమ్మకు ప్రమాదం జరిగిందని చెప్పడం జరిగింది.తోటి కార్మికులు అధికారులు ఎవరైనా పొయ్యి ఆమెను పలకరించారా లేదా అని సమాచారం తెలుసుకోవడం జరిగింది.ఎవరు కూడా రాలేదని చెప్పడం జరిగింది.శానిటేషన్ అడిషనల్ కమిషనర్ ఎన్.రవి కిరణ్ కు ప్రమాదం జరిగిన ఫోటోలు పెట్టడం జరిగింది.వెంటనే స్పందించిన అడిషనల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యను ఫోన్ చేసి కార్మికురాలి సమాచారం అడగడం జరిగింది. డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యతో వనంపల్లి జైపాల్ రెడ్డి చర్చించడం జరిగింది.మున్సిపల్ సంఘం యూనియన్ ఆధ్వర్యంలో కార్మికురాలి ఇంటికి అత్తాపూర్ సర్కిల్ డి.ఈ తిరుపతి,ఏఈ ఆశిష్ వారి ఇంటికి వెళ్లి శంకరమను పరామర్శించడం జరిగింది. యూనియన్ నాయకులతో కలిసి అధికారులు ఆమె పరిస్థితి అడిగి తెలుసుకుని సమాచారం డిప్యూటీ కమిషనర్ కు చెప్పడం జరిగింది. కార్మికురాలికి ఎడమ చెయ్యి నెత్తి పలగడం పక్కటెముకలు తిరగడం జరిగింది .కార్మికురాలు కోలుకోవడానికి సుమారు ఒక సంవత్సరం పాటు పడుతుంది అధికారులు మానవత్వ ద్రుపతమ్మతో ఆదుకోవాలి.రాజేంద్రనగర్ జోన్ లో అత్తాపూర్,రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులని ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక అనే పేరు మీద కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పారిశుద్ధ్య పనులు చేసే దానికన్నా వారిని రెండు మూడు కిలోమీటర్లు నడిపించడతో కార్మికులు అలసిపోతున్నారు.విధులకు వచ్చినటువంటి కార్మికుల పైనే పని భారం పడడంతో కార్మికులు మరుసటి రోజు విధులకు రావాలంటే రాలేక పోతున్నారు.ప్రజా పాలన పేరుతో ఇప్పటికైనా అధికారులు కార్మికులపై పని భారాన్ని తగ్గించాలి.నాలుగు నెలలు అవుతున్న కార్మికులకు చీపుర్లు పనిముట్లు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు ఏ రాజు,టి.ఆనంద్,శ్రీకాంత్,అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ మోటార్స్ మల్టీ బ్రాండ్ టూ వీలర్ షోరూం ప్రారంభించిన

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్ :** ఉప్పల్ నియోజకవర్గంలో కేకేఆర్ గార్డెన్ వద్ద నూతనంగా నెలకొల్పిన గౌతమ్ మోటార్స్ మల్టీబ్రాండ్ టూ వీలర్ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి షోరూమ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఇలాంటి వ్యాపార సంస్థలు ముందుకు రావడం ఆనందకరమని పేర్కొన్నారు. వినియోగదారులకు ఒకే చోట పలు ప్రముఖ కంపెనీల టూ వీలర్లు అందుబాటులో ఉండటం మంచిదని ఆయన అన్నారు.గౌతమ్ మోటార్స్‌లో హోండా, రాయల్ ఎన్ఫీల్డ్, హీరో,యమహా,బజాజ్,టీవీఎస్, సుజుకి వంటి ప్రముఖ కంపెనీల వాహనాలు అందుబాటులో ఉండగా,స్పాట్ ఫైనాన్స్,స్పాట్ అప్రూవల్,స్పాట్ డెలివరీ వంటి సేవలు వినియోగదారులకు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి,పిల్లి నాగరాజు,అన్య బాలకృష్ణ,జితేందర్ రెడ్డి,పంగా మహేందర్ రెడ్డి, చిలుకూరి శ్రీకాంత్,బిఎస్ఎన్ఎల్ రాజు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలల్లో 343 కేసులు నమోదు..

**నాంపల్లి,హైదరాబాద్ :** రహదారి భద్రతను మెరుగుపరచడంలో




భాగంగా,హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మార్చి 20,21తేదీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారని జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్,ట్రాఫిక్ విభాగం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సోదాల్లో మొత్తం 343 మంది వాహనదారులు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు.పట్టుబడిన వారిలో..ద్విచక్ర వాహనదారులు 287,త్రిచక్ర వాహనదారులు శ్రీ24,కార్లు,ఇతర భారీ వాహనదారులు 32వారిలో మద్యం శాతం ఆధారంగా నమోదైన కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.మద్యం మోతాదు శాతం వివరాలు..30నుంచి 50శాతం 71కేసులు,51నుంచి 100 శాతం143కేసులు,101నుంచి150 శాతం 77కేసులు,151నుంచి 200శాతం 30కేసులు,201నుంచి 250శాతం 14కేసులు,251నుంచి 300శాతం 4కేసులు,300 పైన 4కేసులు నమోదు జరిగాయని పేర్కొన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.వాహనదారులు రహదారి నిబంధనలు పాటిస్తూ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

## బిఆర్ఎస్ నేత మహమూద్ ఆలీకి శాంతీదేవి శుభాకాంక్షలు..




**నాంపల్లి,హైదరాబాద్ :** పవిత్ర రంజాన్ పర్వదినం ముస్లిం సోదర, సోదరీ మణుల జీవితాల్లో ఆనందం,శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని కోరుతూ బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు శాంతీ దేవి వారికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.పవిత్ర రంజాన్ పర్వదినంను పురస్కరించుకొని శాంతీ దేవి పార్టీ శ్రేణులతో కలసి బిఆర్ఎస్ నేత మహమ్మద్ మహమూద్ అలీ సాహబ్,ఆజం భాయ్లను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడు తూ.. ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన ఈ రంజాన్ మాసం నెలలో ఉపవాస దీక్షలు,ప్రార్ధనలు చేస్తూ మనసును పవిత్రం చేసుకోవడానికి, మంచి మార్గంలో నడవడానికి,పరస్పర ప్రేమాభిమానాలను పెంపొంది ంచడానికి ఒక మంచి అవకాశమని పేర్కొన్నారు.రంజాన్ లో పేదలకు దానం చేయడం ద్వారా సమాజంలో సమానత్వం పెరుగుతుందన్నారు.ఈ పవిత్ర దినం అందరి జీవితాల్లో సుఖశాంతులు,ఆరోగ్యం,శాంతి,ఆనందం నింపాలని ఆకాంక్షించారు.

# మేడ్చల్ లో జోరుగా 'నీళ్ల'దందా..






**మేడ్చల్ :** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీల్లో నీటి ఎద్దడి మొదలైంది.ఇదే అదునుగా భావిస్తున్న కొందరు ప్రైవేటు వ్యక్తులు 'నీళ్ల దందా'కు తెరలేపారు.మిషన్ భగీరథ నీళ్లు సరిగ్గా రాకపోవడం, భూగర్భ జలాలు అడుగంటడంతో సామాన్య జనం ప్రైవేట్ ట్యాంకర్లను ఆశ్రయించక తప్పడం లేదు. దీన్ని క్యాష్ చేసుకుంటున్న నీటి మాఫియా,ట్యాంకర్ల ధరలను ఆకాశానికి పెంచేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తోంది.? సాధారణంగా ఒక వాటర్ ట్యాంకర్ ధర రూ.600 నుండి రూ.800 ఉండాలి,కానీ డిమాండ్‌ను బట్టి మేడ్చల్ పరిధిలోని మేడ్చల్ టౌన్,కిష్టాపూర్, గుండ్లపోచంపల్లి వంటి ప్రాంతాల్లో ఒక్కో ట్యాంకర్‌కు రూ.1,200 నుండి రూ.1,800 వరకు వసూలు చేస్తున్నారు.అడిగే వారు లేకపోవడంతో "కావాలంటే తీసుకోండి..లేదంటే లేదు" అనే ధోరణిలో నిర్వాహకులు వ్యవహరిస్తు న్నారని స్థానికుల ద్వారా తెలుస్తుంది.చాలా ట్యాంకర్లకు కనీస అనుమతులు లేవు.ఎక్కడ పడితే అక్కడ బోర్ల ద్వారా నీటిని తోడేస్తూ భూగర్భ జలాలను తోడేస్తున్నారు.సరఫరా చేస్తున్న నీరు తాగడానికి యోగ్యమైనవా.? కాదా.? అనే విషయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. క్లోరినేషన్ చేయకుండానే మురికి నీటిని కూడా సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి.నిరుద్యోగులు,అనుభవం లేని డ్రైవర్లతో ట్యాంకర్లను నడిపిస్తూ కాలనీ రోడ్లపై వేగంగా వెళ్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రైవేట్ వ్యక్తులు ఇంత బహిరంగంగా దందా సాగిస్తున్నా సంబంధితశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిప డుతున్నారు.వాటర్ వర్క్స్ అధికారులు స్పందించి ప్రభుత్వ ట్యాంకర్ల సంఖ్యను పెంచాలని,ప్రైవేట్ దోపిడీని అరికట్టాలని కోరుతున్నారు.

# స్వచ్ఛ రాజేంద్రనగర్ జోన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యం..







స్వచ్ఛ సండేను విజయవంతం చేయాలి..
రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ మందు మకరంద్

**రాజేంద్రనగర్ :** స్వచ్ఛ రాజేంద్రనగర్ జోన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ మందు మకరంద్ పేర్కొన్నారు.స్వచ్ఛ సండే కార్యక్రమం కింద రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడ జాగిర్‌లో పీరంచెరువు వద్ద కమ్యూనిటీ భాగస్వా మ్యంతో లేక్ క్లీనింగ్ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ మందు మకరంద్,డిప్యూటీ కమిషనర్ సురేంద్రరెడ్డి,డీపీవో స్వాతి,ట్రైనీ గ్రూప్-1 ఆఫీసర్లు,యూసీడీ టీమ్,ఎంటమాలజీ డిపార్ట్మెంట్, శానిటేషన్ డిపార్ట్మెంట్,ఈఎంఓహెచ్ పాల్గొన్నారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కూడా చురుకుగా పాల్గొని లేక్ డెవలప్‌మెంట్‌పై తమ సూచనలు తెలియజేశారు. త్వరలోనే కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించి సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించాలని నిర్ణయించారు. అదేవిధంగా ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో డ్రోన్ సాయంతో స్ప్రేయింగ్ నిర్వహించి మలేరియా ,డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు చర్యలు తీసుకున్నారు.ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రతి నెల ఒక సారి స్పెషల్ డ్రైవ్ చేపట్టి వ్యర్థాలను తొలగించా లన్నారు. పీరంచెరువు లేక్ లో వ్యర్థాలు వేయకుం డా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 99రోజుల కార్యాచరణ ప్రణాళిక రాజేంద్రనగర్ జోన్ లో సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు.

# అత్తాపూర్ సర్కిల్లో స్వచ్ఛ సండే









**రాజేంద్రనగర్ :** అత్తాపూర్ సర్కిల్-20లో స్వచ్ఛ సండే కార్యక్రమం -- ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహి ంచారు .ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా జీహెచ్ఎంసీ అట్టాపూర్ సర్కిల్-20 పరిధిలో మార్చి 22, 2026 ఆదివారం స్వచ్ఛ సండే-- సరస్సు శుభ్రత కార్యక్రమంను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో సరస్సుల పరిసర ప్రాంతాలను శుభ్రపరిచే పనులు చేపట్టి, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, శానిటేషన్ సిబ్బంది,జీహెచ్ఎంసీ అధికారులు ఉత్సాహంగా పాల్గొని,పరిశుభ్రతపై తమ బాధ్యత ను చాటిచెప్పారు.సాయిబాబానగర్‌లోని మార్సాబా యి కుంట సరస్సు నుండి కాటేదాన్ మెయిన్ రోడ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి, ఆరోగ్య కరమైన జీవనానికి పరిశుభ్రమైన పరిసరాలు అవసరమని ప్రజలకు తెలియజేశారు.ఈ సందర్భ ంగా అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి.సమ్మయ్య మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ లో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని పేర్కొన్నారు .ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, శానిటేషన్ ఆటో టిప్పర్ వాహనాలకు అప్పగిం చాలని సూచించారు.గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ నిర్మూలనకు ప్రజల సహకారం అత్యంత అవసరమని ఆయన తెలిపారు.అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని 9 చెరువుల్లో కుడు శుభ్రత పనులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో డీఈఈ తిరుపతి,ఏఈఈ ఆశిష్,శానిటేషన్ సిబ్బంది,ఎంటమాలజీ విభాగం సిబ్బంది,ఆర్పీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమం ద్వారా నగరాన్ని పరిశు భ్రంగా,ఆరోగ్యకరంగా ఉంచేందుకు జీహెచ్ఎంసీ కట్టుబాటును పునరుద్ఘాటిస్తూ,ప్రజలందరూ స్వచ్ఛ తను అలవాటు చేసుకుని నగరాభివృద్ధికి సహకరి ంచాలని విజ్ఞప్తి చేశారు.

## అత్తాపూర్ లో ప్రాపర్టీ టాక్స్ పరిష్కార వేదిక..

ఈ నెలాఖరు వరకు ఈ స్కీమ్..
అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య







**రాజేంద్రనగర్ :** ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం వేదిక కార్యక్రమం రాజేంద్రనగర్ జోన్ అత్తాపూర్ సర్కిల్లో ఆదివారం డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రజల నుండి వచ్చిన ప్రాపర్టీ టాక్స్ సంబంధిత ఫిర్యాదులను స్వీకరించి,వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అసెస్మెంట్స్ వ్యత్యాసాలు, కోర్టు వివాదాలకు సంబంధించి ప్రజలు అధికారులతో సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.ఆస్తి పన్నుకు సంబంధించి ఇతరత్రా సమస్యలను సైతం సత్వరం పరిష్కరించుకు నేందుకు ఈ వేదికలు ఉపయోగపడతాయని చెప్పారు .పన్ను సంబంధిత సమస్యలున్న పౌరులు అవసరమైన పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.'వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓటీఎస్)'పథకం ద్వారా పాత బకాయిలపై పేరుకుపోయిన వడ్డీలో ఏకంగా 90 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నెలాఖరు వరకు ఈ స్కీమ్ అమల్లో ఉండనుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీలు,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## శరవేగంగా కొనసాగుతున్న మహిళ సమైక్య భవనం పనులు..



**నిజాంపేట :** మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో ఆదివారం మహిళా సమైక్య భవనానికి స్లాబ్ పోయడం జరిగింది.మహిళా సమైక్య భవనం మంజూరు చేసిన స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు గ్రామ సర్పంచ్ పాతూరి భాను ప్రకాష్ రెడ్డి,ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు పనులు శరవేగంగా కొనసాగుతు న్నాయన్నారు.ఈ కార్యక్రమంలో సైట్ ఇంజనీర్ రవీందర్, పాతూరి బాల్ రెడ్డి,వార్డు సభ్యులు నర్సింలు,కృష్ణయాదవ్, రాములు, గ్రామస్తులువడ్ల యాదగిరి,పిట్ల రమేష్,అందె మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయం వద్ద సీసీ రోడ్డు పనులు ప్రారంభం..



**నిజాంపేట :** మండల కేంద్రంలోని శ్రీరేణుకఎల్ల మ్మ ఆలయం వద్ద ఎమ్మెల్యే నిధులలో భాగంగా సీసీ రోడ్డు పనులకై రూ. 7 లక్షలు మంజూరు కాగా ఆదివారం గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్,మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామన్నారు.మండలానికి అహర్నిశలు కృషి చేస్తూ మండల అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు నాయకులు గౌడ సంఘ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొమ్మాట బాబు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నసీరుద్దీన్, మాజీ సర్పంచ్ లు కొమ్మట సత్యనారాయణ,బజార్ తిరుమలగౌడ్ ,ఉపసర్పంచ్ గేరిగంటి బాబు,వార్డు సభ్యులు నాయిని లక్ష్మణ్, ప్రశాంత్,బండారి ఎల్లం,సంధ్య,తాడెంలత,పంపరి నగేష్,దుర్గయ్య, నజీమా,మావు రంరాజు,డైరెక్టర్ రాజిరెడ్డి, గౌడ సంఘ సభ్యులు స్వామి గౌడ్, రాములుగౌడ్,సిద్దాగౌడ్,బాలరాజగౌడ్,మల్లేశం గౌడ్,కిషన్ గౌడ్, వెంకట్ గౌడ్,మహేష్ గౌడ్, చంద్రకాంత్ గౌడ్,ప్రశాంత్ గౌడ్,రంజిత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కదా అని కూల్ డ్రింక్స్‌ను అధికంగా తాగుతున్నారా..



వేసవి వేడి ప్రజలకు చల్లటి పానీయాలను తాగాలనే కోరిక కలిగిస్తుంది. ముఖ్యంగా తీపి రుచి, గ్యాస్ కలిగిన సాఫ్ట్ డ్రింక్స్ తాగడం ద్వారా వెంటనే దాహం తగ్గినట్లు అనిపిస్తుంది. అందుకే వేసవిలో సాఫ్ట్ డ్రింక్స్ వినియోగం గణనీయంగా పెరుగుతుంది. అయితే వీటిలో ఉండే అధిక చక్కెర, కెఫీన్ వంటి పదార్థాలు అలవాటుగా మారే ప్రమాదం ఉంది. పరిశోధనల ప్రకారం, ఈ పానీయాలను తరచుగా తీసుకోవడం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సాఫ్ట్ డ్రింక్స్‌లో ఉండే అధిక ఫ్రక్టోజ్ శరీరంలో ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు దారితీస్తుంది. ఇది టైప్-2 డయాబెటిస్‌కు ముందస్తు సంకేతంగా పరిగణించబడుతుంది. అదనంగా, అధిక చక్కెర లివర్‌లో కొవ్వుగా మారి నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్యను కలిగించే అవకాశం ఉంది. దంతాల ఆరోగ్యంపైనా ఇవి ప్రతికూల ప్రభావం చూపుతాయి. సోడాలో ఉండే ఫాస్ఫారిక్, కార్బోనిక్ యాసిడ్లు దంతాల పైపొరను దెబ్బతీసి దంతాలు పుచ్చిపోవడానికి కారణమవుతాయి. అలాగే ఇవి కాల్షియం శోషణను తగ్గించి ఎముకలను బలహీనపరచి ఆస్టియోపోరోసిస్ ప్రమాదాన్ని పెంచుతాయి.

**అనేక విధాలుగా ప్రభావం..**

సాఫ్ట్ డ్రింక్స్‌లో పోషక విలువలు చాలా తక్కువగా ఉంటాయి. ఇవి కేవలం ఎంప్టీ కాలరీలు మాత్రమే ఇస్తాయి. ఫలితంగా, శరీరానికి అవసరమైన పోషకాలు అందకుండా అదనపు కాలరీలు చేరి అస్వస్థకరమైన ఆహార అలవాట్లకు దారితీస్తాయి. అదేవిధంగా, లిక్విడ్ కాలరీలు తృప్తి కలిగించకపోవడంతో మరింత ఆహారం తీసుకునే అవకాశం ఉంటుంది. దీని వల్ల బరువు పెరగడం, ఊబకాయం, గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. సాఫ్ట్ డ్రింక్స్‌లో కెఫీన్ అధికంగా ఉంటుంది. కెఫీన్ అధికంగా ఉండే సాఫ్ట్ డ్రింక్స్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండె వేగం పెరగడం, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలు తలెత్తవచ్చు. ముఖ్యంగా రాత్రి సమయంలో వీటిని తీసుకోవడం నిద్ర నాణ్యతను దెబ్బతీస్తుందని వైద్యులు చెబుతున్నారు. వేసవిలో వీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ సమస్య కూడా రావచ్చు. కెఫీన్, చక్కెర మూత్ర విసర్జనను పెంచి శరీరంలో నీటి శాతం తగ్గించే అవకాశం ఉంది. ఇక గుండె ఆరోగ్యంపై కూడా వీటి ప్రభావం ఉంటుంది. ప్రతిరోజూ చక్కెర పానీయాలు తీసుకునే మహిళల్లో గుండె జబ్బుల ప్రమాదం దాదాపు 20 శాతం వరకు పెరుగుతుందని ఒక అధ్యయనం చెబుతోంది. రక్తపోటు, ట్రైగ్లిజరైడ్స్ పెరగడం వంటి సమస్యలు కూడా గమనించవచ్చు. అధికంగా సాఫ్ట్ డ్రింక్స్ తీసుకోవడం కిడ్నీలపై ఒత్తిడిని పెంచుతుంది. వీటిలో ఫాస్ఫారిక్ యాసిడ్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీ స్టోన్స్, దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. కనుక వేసవిలో సాఫ్ట్ డ్రింక్స్ ను తీసుకోకపోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**ఈ పానీయాలు అయితే మంచిది..**

ఇక సాఫ్ట్ డ్రింక్స్‌కు బదులుగా ఆరోగ్యకరమైన పానీయాలను ఎంచుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణ నీరు ఉత్తమమైన ఎంపిక. దీనిలో నిమ్మకాయ, పండ్ల ముక్కలు కలిపి రుచిని పెంచుకోవచ్చు. హెర్బల్ టీలు చల్లగా తీసుకుంటే రిఫ్రెషింగ్‌గా ఉండటంతో పాటు కాలరీలు ఉండవు. కొబ్బరి నీరు సహజ ఎలక్ట్రోలైట్స్‌తో శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. గ్యాస్ కావాలనుకునే వారికి షుగర్ లేకుండా ఉన్న స్పార్క్లింగ్ వాటర్ మంచి ఎంపిక అని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే అనేక భారతీయ సంప్రదాయ పానీయాలు కూడా మంచి ప్రత్యామ్నాయాలు అని చెప్పవచ్చు. శికంజీ, ఛాస్, సత్తు పానీయం, ఆమ్ పన్నా, కోకుమ్ శర్బత్, బెల్ శర్బత్, తండాయి, గోండ్ కతీరా వంటి పానీయాలు శరీరాన్ని చల్లబరచడంలో సహాయపడతాయి. అదనంగా, పండ్లు, కూరగాయలతో తయారు చేసే స్మూతీలు పోషకాలు అందించడంతో పాటు తృప్తిని ఇస్తాయి. వేసవిలో దాహం తీర్చుకోవడానికి సాఫ్ట్ డ్రింక్స్ తాగడం సాధారణమే అయినప్పటికీ, వాటి అధిక వినియోగం ఆరోగ్యానికి హానికరం. అందువల్ల ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం ద్వారా శరీరాన్ని చల్లగా ఉంచుకోవడంతో పాటు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చునని నిపుణులు తెలియజేస్తున్నారు.

# వేసవిలో శరీరానికి ఐరన్ లభించాలంటే.. ఈ ఆహారాలను తీసుకోవాలి



ఇనుము మనిషి శరీరానికి అత్యంత అవసరమైన ఖనిజం. ఇది హిమోగ్లోబిన్ తయారీలో కీలక పాత్ర పోషిస్తుంది. హిమోగ్లోబిన్ రక్తం ద్వారా ఆక్సిజన్‌ను శరీరమంతా చేరవేయడానికి సహాయపడుతుంది. శరీరంలో ఇనుము సరిపడినంత ఉండటం వల్ల శక్తి స్థాయిలు, మెదడు పనితీరు మెరుగ్గా ఉంటాయి. ఇనుము లోపం వల్ల అనీమియా అనే సమస్య ఏర్పడుతుంది. ఈ సమస్య భారతీయ మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. దీని వల్ల అలసట, బలహీనత, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. అలాగే శరీరంలోని పలు ముఖ్యమైన ప్రక్రియలకు కూడా ఇనుము అవసరం. ఇనుము స్థాయిని పెంచుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం అత్యంత ప్రభావవంతమైన మార్గం. ఆహారాల్లో హీమ్ ఐరన్ (జంతు ఆహారాల్లో), నాన్-హీమ్ ఐరన్ (మొక్కల ఆహారాల్లో) అనే రెండు రకాల ఐరన్ లభిస్తాయి. ఈ రెండింటినీ సమతుల్యంగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన ఇనుము అందుతుంది. వేసవిలో ఐరన్ ను అందించే అనేక భారతీయ ఆహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి.

**దానిమ్మ పండ్లు, బీట్ రూట్..**

వేసవిలో ఐరన్ ను పెంచుకోడానికి దానిమ్మ పండు మంచి ఎంపిక. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, ఇనుము, ఫైబర్, పొటాషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జీర్ణక్రియను సులభతరం చేయడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. పాలకూర కూడా ఇనుముకు మంచి వనరు. ఇది నాన్-హీమ్ ఐరన్ కలిగి ఉండటంతో శరీరానికి ఉపయోగపడుతుంది. దీనిని సలాడ్లు, పప్పు లేదా స్మూతీల రూపంలో తీసుకోవచ్చు. బీట్‌రూట్ రక్త ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది రెడ్ బ్లడ్ సెల్స్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని సలాడ్ లేదా రైతా రూపంలో తీసుకోవచ్చు. పప్పులు, శనగలు వంటి ఆహారాలు కూడా మంచి ఐరన్ వనరులు. ఇవి శాకాహారులకు ఉత్తమమైన ఎంపికగా నిలుస్తాయి, రోజువారీ ఆహారంలో సులభంగా చేర్చుకోవచ్చు. పుచ్చకాయలో ఇనుము తక్కువగా ఉన్నప్పటికీ, వేసవిలో శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఇది దాహాన్ని తీర్చడంలో కూడా సహాయపడుతుంది. బెల్లం సహజంగా ఇనుము అందించే ఆహారం. చక్కెరకు బదులుగా కొద్దిగా బెల్లం తీసుకోవడం వల్ల శరీరానికి కొంత ఇనుము లభిస్తుంది. అయితే దీనిని మితంగా మాత్రమే తీసుకోవాలి.

**మునగ ఆకులు, విటమిన్ సి..**

మునగలో ప్లాంట్-బేస్డ్ ఐరన్ అధికంగా ఉంటుంది. ఇందులో విటమిన్ సి కూడా ఉండటంతో ఐరన్ శోషణను మెరుగుపరుస్తుంది. అందువల్ల ఇది ప్రత్యేకంగా ఉపయోగకరమైన ఆహారమని చెప్పవచ్చు. ఇవే కాకుండా గింజలు, విత్తనాలు, పూర్తి ధాన్యాలు, చేపలు, డ్రై ఫ్రూట్స్ కూడా ఐరన్ మంచి వనరులుగా పరిగణించబడతాయి. ఈ ఆహారాలను తీసుకోవడంతోపాటు ఐరన్ శోషణను మెరుగుపరచడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. హీమ్, నాన్-హీమ్ ఐరన్ రెండింటినీ కలిపి తీసుకోవడం మంచిది. అలాగే విటమిన్ సి ఉన్న ఆహారాలను ఐరన్ ఉన్న భోజనంతో తీసుకుంటే శరీరం ఐరన్‌ను సులభంగా గ్రహిస్తుంది. అదేవిధంగా టీ, కాఫీ, కాల్షియం వంటి పదార్థాలను ఐరన్ ఉన్న భోజనంతో కలిసి తీసుకోవడం నివారించాలి, ఎందుకంటే ఇవి ఐరన్ శోషణను తగ్గిస్తాయి. వేసవిలో ఈవిధంగా సరైన ఆహారం, మంచి అలవాట్ల ద్వారా శరీరంలో ఇనుము స్థాయిని సులభంగా పెంచుకోవచ్చు. ఇది ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# రాత్రంతా ధనియాలు నానబెట్టి ఉదయాన్నే ఆ నీళ్లు తాగండి.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?



వంటింట్లో ఉండే రకరకాల మసాలా దినుసుల్లో ధనియాలు కూడా ప్రధానమైనవి. దాదాపు అన్ని రకాల వంటకాల్లో ధనియాలను సువాసన కోసం వినియోగిస్తుంటారు. ధనియాల్లోని ఔషధ గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే మన పూర్వీకులు ధనియాలను ఆహారంలో భాగం చేశారు. అయితే ధనియాలను కేవలం వంటల్లో ఉపయోగించడం ద్వారా మాత్రమే కాకుండా.. ఔషధంగా కూడా వినియోగించవచ్చు. ధనియాలను రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఆ నీళ్లను ఉదయాన్నే తాగితే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయట. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

ప్రయోజనాలు..

ప్రతిరోజు ఉదయం నానబెట్టిన ధనియాల నీటిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ రాడికల్స్‌కి వ్యతిరేకంగా పోరాడుతాయి. ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తాయి. ఆరోగ్య నిపుణులు తెలిపిన ప్రకారం.. బరువు తగ్గాలనుకునే వారికి ఈ ధనియాల నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. ధనియాల నీటితో జీవక్రియ మెరుగవుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలకు చెక్ పెట్టొచ్చు. తీసుకున్న ఆహారం బాగా జీర్ణమవుతుంది.


ధనియాల్లో విటమిన్ కె, విటమిన్ సి, విటమిన్ ఎ పుష్కలంగా లభిస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడంవల్ల జుట్టు ఆరోగ్యానికి ఎంతో మంచిది. ప్రతి రోజు ధనియాలు నానబెట్టిన నీటిని తీసుకుంటే జుట్టు రాలుడు సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.

డయాబెటిస్ బాధితులకు కూడా ధనియాల నీరు ఎంతో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా రక్తంలో షుగర్ లెవల్స్ ఎక్కువగా ఉండేవారు ప్రతి రోజూ ఉదయం నానబెట్టిన ధనియాల నీటిని తీసుకుంటే షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి.

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులైన జలుబు, దగ్గు లాంటి సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే రోజూ ధనియాల నీటిని తాగాలని నిపుణులు సూచిస్తున్నారు.

కిడ్నీ సమస్యలతో బాధపడే వారికి కూడా ధనియాల నీరు బాగా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా యూరినరీ ట్రాక్ ఇన్‌ఫెక్షన్ సమస్యలు ఉన్నవారు కూడా ధనియాల నీటిని రోజూ పరగడుపున తీసుకోవాలి.

# వేసవి సీజన్‌లో వాకింగ్ ఏ సమయంలో చేయాలి.. ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి..



నడక ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే వ్యాయామం. ఇది చాలా సులభమైనది, ఎవరైనా తమ రోజువారీ జీవితంలో సులభంగా చేర్చుకోవచ్చు. వయస్సు, ఫిట్‌నెస్ స్థాయి లేదా ప్రదేశంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ నడకను అలవాటు చేసుకోవచ్చు. అందుకే చాలా మంది రోజుకు 10వేల అడుగులు నడవాలని లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. అయితే, వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ఈ లక్ష్యాన్ని సాధించడం కష్టతరం చేస్తాయి. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి మించి నమోదవుతున్నాయి. ×అంఖు వీవ్వశీతీశ్రీశీస్త్రఅఝ్రీ ణవజూఖతీఎవత్ (×వీణ) ఆరెంజ్ అలర్ట్ జారీ చేసి, హీట్‌వేవ్‌లాంటి పరిస్థితులు ఉంటాయని హెచ్చరించింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 38 నుండి 40 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యాయి. ఇదే పరిస్థితి దాదాపు అన్ని చోట్ల కనిపిస్తోంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిని మించి నమోదవుతున్నాయి.

**ఉదయం, సాయంత్రం ఈ వేళల్లో..**

ఈ పరిస్థితుల్లో 10వేల అడుగులు నడవడానికి సరైన సమయం ఎంచుకోవడం చాలా ముఖ్యం. వేసవిలో ఉదయం 5 గంటల నుండి 7 గంటల మధ్య లేదా సాయంత్రం 6 నుండి 8 గంటల మధ్య నడవడం ఉత్తమ సమయం అని నిపుణులు చెబుతున్నారు. ఈ సమయంలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటం వల్ల డీహైడ్రేషన్, హీట్‌స్ట్రోక్ వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే ఉదయం గాలి తాజాగా ఉండి శరీరానికి శక్తిని అందిస్తుంది. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు నడవడం ప్రమాదకరమని, ఎందుకంటే ఈ సమయంలో ఖం కిరణాలు ఎక్కువగా ఉంటాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. నడక ప్రారంభించే వారు మొదట రోజుకు 20 నుండి 30 నిమిషాలు నడవడం ప్రారంభించి, క్రమంగా 30 నుండి 60 నిమిషాలకు పెంచుకోవాలి. అవసరమైతే ఉదయం, సాయంత్రం చిన్న సెషన్లుగా విభజించి నడవవచ్చు. ఉదాహరణకు ఉదయం 15 నిమిషాలు, సాయంత్రం 15 నిమిషాలు నడవడం కూడా మంచి పద్ధతని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే వేసవిలో నడుస్తున్నప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని కూడా వారు సూచిస్తున్నారు.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి..**

ముందుగా, నీరు ఎక్కువగా తాగడం చాలా ముఖ్యం. నడకకు ముందు, మధ్యలో, తర్వాత నీటిని ఎక్కువగా తాగాలి. ఎలక్ట్రోలైట్ పానీయాలను కూడా తీసుకోవచ్చు. అలాగే డీహైడ్రేషన్‌ను పెంచే కాఫీ, మద్యం వంటి పానీయాలను తగ్గించడం మంచిది. అదే విధంగా సూర్యరశ్మి నుండి శరీరాన్ని రక్షించుకోవడం కూడా చాలా ముఖ్యం. నడకకు వెళ్లినప్పుడు స్రాఫీ 30 లేదా అంతకంటే ఎక్కువ శాతం కెపాసిటీ గల సన్‌స్క్రీన్ ఉపయోగించడం, టోపీ, సన్‌గ్లాసెస్ ధరించడం వంటివి చేయాలి. అలాగే శరీరానికి గాలి సులభంగా తగిలేలా తేలికపాటి దుస్తులు ధరించడం ద్వారా వేడి ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు.

# బిజినెస్

## ఉద్యోగులకు ఏఐ ట్రైనింగ్.. పియర్సన్‌తో టీసీఎస్ జట్టు




ముంబై: గ్లోబల్ లెర్నింగ్ సర్వీసుల సంస్థ పియర్సన్‌తో ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) జట్టు కట్టింది. కృత్రిమ మేథతో సిబ్బందికి శిక్షణనిచ్చి, వారిని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుకోవడంలో కంపెనీలకు తోడ్పాటు అందించేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడనుంది. ఇందుకోసం ఇరు సంస్థలు ఏఐ ఆధారిత లెర్నింగ్ ప్రోడక్టులు, సర్వీసులను రూపొందిస్తాయి. నియామకాల్లో, సిబ్బంది అభివృద్ధి ప్రోగ్రాంలలో అభ్యర్థుల సామర్థ్యాలను మదింపు చేసే ప్రక్రియలో పియర్సన్‌కి చెందిన వెర్సాంట్ ఇంగ్లీష్ ప్రొఫిషియెన్సీ విధానాన్ని టీసీఎస్ ఉపయోగించనుంది. మరోవైపు అంతర్జాతీయ ట్రావెల్ సర్వీసులను డిజిటలీకరించే దిశగా ప్రముఖ ట్రావెల్ టెక్నాలజీ సంస్థ అమెడ్యూస్‌తో టీసీఎస్ చేతులు కలిపింది. మరోవైపు, ఐటీ ఇన్‌ఫ్రా, డేటా సెంటర్లు, ఇతరత్రా టెక్నాలజీల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకునే దిశగా ఆటోమేషన్ దిగ్గజం ఏబీబీ, టీసీఎస్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి.

## ఇన్‌ఫ్రా స్పీడుకు బ్రేకులు.. పడిపోయిన వృద్ధి



**న్యూఢిల్లీ:** కీలకమైన ఎనిమిది మౌలిక రంగాల గ్రూప్ వృద్ధి ఫిబ్రవరిలో మూడు నెలల కనిష్టానికి నెమ్మదించింది. రిఫైనరీ ఉత్పత్తులు, ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తి క్షీణించడంతో 2.3 శాతానికి పరిమితమైంది. గతేడాది ఫిబ్రవరిలో ఇది 3.4 శాతంగా నమోదైంది. కేంద్రం విడుదల చేసిన గణాంకాల ప్రకారం తాజాగా ఫిబ్రవరిలో ఎరువులు, సిమెంటు, విద్యుదుత్పత్తి వరుసగా 3.4 శాతం, 9.3 శాతం, 0.5 శాతం మేర క్షీణించింది. అయితే బొగ్గు, ఉక్కు ఉత్పత్తి మాత్రం మెరుగ్గా నమోదైంది. ఇక ఏప్రిల్--ఫిబ్రవరి మధ్యకాలంలో ఇన్‌ఫ్రా వృద్ధి 2.9 శాతానికి పరిమితమైంది. గతేడాది ఇదే వ్యవధిలో 4.4 శాతంగా నమోదైంది. పశ్చిమాసియా ఉద్రిక్తతలు తలెత్తడానికి ముందు నుంచే కీలక రంగాల వృద్ధి నెమ్మదించిందని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా చీఫ్ ఎకానమిస్ట్ అదితి నాయర్ తెలిపారు.

# స్మార్ట్‌ఫోన్ - ల్యాప్‌టాప్ ధరల దూకుడు



సెమీకండక్టర్ చిప్‌సెట్ల కొరత రెండేళ్ల క్రితం ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాల తయారీని తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. ఇప్పుడు మెమొరీ చిప్‌లు ధరలు పెరగడం వల్ల స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్ ధరలు అంతకంతకూ అధికమవుతున్నాయి. డిర్యామ్, నంద్ స్టోరేజీ వ్యయాలు పెరగడం, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ అంతకంతకూ క్షీణించడం ఈ పరిస్థితికి కారణం. ఫలితంగా గతేడాదితో పోలిస్తే 2026లో స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు 13% తగ్గొచ్చని పరిశ్రమ సంఘాలు అంచనా వేస్తున్నాయి.

**ధరల పెరుగుదలకు కారణాలివీ**

ఫోన్, కంప్యూటర్ వంటి పరికరాల్లో డేటాను శాశ్వతంగా భద్రపరచేందుకు వాడే స్టోరేజీ మాడ్యూల్స్ కోసం సెమీకండక్టర్ చిప్స్ కావాలి. వీటి ధరలు ప్రతినెలా పెరుగుతున్నాయి. ముఖ్యంగా 512 జీబీ, 1 టీబీ మాడ్యూల్స్ ధరలు మరింత అధికమవుతున్నాయి. స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లలో కీలకమైన డిర్యామ్ (డైనమిక్ ర్యాండమ్ యాక్సెస్ మెమొరీ), స్టోరేజీ మాడ్యూల్/నంద్ ఫ్లాష్‌కు అంతర్జాతీయంగా కొరత ఎక్కువైంది. ఏఐ (కృత్రిమమేధ) డేటా సెంటర్లకు అవసరమైన హైబ్యాండ్‌విడ్త్ మెమొరీ (హెచ్‌బీఎం) వ్యవస్థలకు అంతర్జాతీయంగా ఒక్కసారిగా గిరాకీ పెరగడం ఇందుకు కారణం. మొమొరీచిప్‌లు తయారు చేసే ఎస్‌కే హైనిక్స్, మైక్రాన్ టెక్నాలజీ, శామ్‌సంగ్ వంటివి తాము తయారు చేస్తున్న మొమొరీ కార్డులను డేటా సెంటర్లకే కేటాయిస్తున్నాయి. ఫలితంగా గత నవంబరు నుంచి వీటి ధరలు 50% పెరిగాయని సమాచారం. అందువల్లే స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీలు ధరలు పెంచేస్తున్నాయి. ల్యాప్‌టాప్‌ల ధరలు కూడా దాదాపు 20-25% పెరిగాయని, వీటి అమ్మకాలూ నిదానిస్తున్నాయని చెబుతున్నారు.

డాలర్ ప్రభావం

డాలర్ విలువ రూ.93ను మించడం వల్ల, విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులన్నీ భారమవుతున్నాయి. స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు దేశీయంగా రూపొందుతున్నా, వాటిల్లోని కీలక విడిభాగాలను దిగుమతి చేసుకుని, ఇక్కడ అసెంబ్లింగ్ చేయిస్తున్నారు. ఇందువల్లే వివో, ఓపో, రియల్‌మి, పోకో, శామ్‌సంగ్, వన్‌ప్లస్, మోటరోలా, షియామీ కంపెనీల ఫోన్ల ధరలు 40% వరకు పెరిగాయి.

శామ్‌సంగ్ ప్రీమియం ఫోన్ ఎస్ 26 ధరలను తీసుకుంటే, అదే తరహా ఎస్ 25 కంటే రూ.20,000 ఎక్కువగా ఉంది. 5జీ ఫీచర్ల వల్ల ప్రారంభశ్రేణి స్మార్ట్‌ఫోన్ల ధర రూ.7,500-8000 నుంచి రూ.11,000- 11,500కు చేరింది.

**అమ్మకాలు తగ్గేందుకు..**

స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు తగ్గేందుకు, ధరలు పెరగడంతో పాటు రాయితీలు తగ్గడమూ కారణమని చెబుతున్నారు. ముడిపదార్థాలు, విడిభాగాల ధరలు పెరిగిన నేపథ్యంలో.. ఆన్‌లైన్ పోర్టళ్లు, విక్రయశాలలు కూడా ఫోన్లపై రాయితీలు తగ్గించేశాయి. స్మార్ట్‌ఫోన్ల అమ్మకాల్లో 60% వరకు రూ.25,000 లోపువే ఉంటాయి. ఈ విభాగ కొనుగోలుదార్లకు ధర-రాయితీ అత్యంత ఆకర్షణీయం. వీటిల్లో ప్రతికూలత వల్ల, కొనుగోలు నిర్ణయాన్ని వాయిదా వేస్తున్నారు.

**మారుతున్న కొనుగోలుదార్ల ధోరణి**

కొత్త ఫోన్ల ధరలు పెరగడంతో, ప్రారంభస్థాయి కొనుగోలుదార్లు సెకండ్‌హ్యాండ్ మార్కెట్‌ను ఆశ్రయిస్తున్నారని ఆలిండియా మొబైల్ రిటెయిలర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ కైలాష్ లఖ్యానీ 'ఈనాడు'కు తెలిపారు. ఇందువల్ల సంప్రదాయ విక్రయశాలల్లో స్మార్ట్‌ఫోన్ల విక్రయాలు ఈ ఏడాది జనవరి - ఫిబ్రవరి మధ్య 35% తగ్గాయని, మార్చిలోనూ నెమ్మదిగానే ఉన్నాయని వివరించారు. యుద్ధ పరిస్థితుల వల్ల, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగితే, ఫోన్లు - ల్యాప్‌టాప్‌ల అమ్మకాలపై మరింత ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు.

## మధుమేహ రోగులకు ఊరట




మధుమేహం, దీర్ఘకాలిక ఊబకాయం (అధిక బరువు) సమస్యలు ఉన్నవారి చికిత్సకు సమర్థంగా ఉపయోగపడే 'సెమాగ్లుటైడ్' ఔషధం సామాన్యులకూ అందుబాటులోకి రానుంది. అంతర్జాతీయంగా 'ఓజెంపిక్', 'విగోవి' వంటి బ్రాండ్ల పేర్లతో ఆదరణ పొందిన ఈ మందు.. శరీరంలో జీఎల్‌పీ-1 హార్మోన్ తరహాలో పనిచేసే ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది. గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుంది. ఈ బ్రాండ్‌ను ఆవిష్కరించిన నోవో నార్డిస్క్ ఉత్పత్తి చేస్తున్న మందుల ధరలు అధికంగా ఉండటంతో, మనదేశంలో సామాన్యులు వినియోగించడం కష్టంగా ఉంది. ఈ మందుకు సంబంధించిన మాలిక్యూల్ పేటెంట్ గడువు మనదేశంలో ముగిసిన నేపథ్యంలో, డాక్టర్ రెడ్డీస్, గ్లెన్‌మార్క్, జైడస్, టొరెంట్, ఆల్కెమ్, యూఎస్‌వీలాంటి భారతీయ ఫార్మా దిగ్గజాలన్నీ శనివారం తమ జనరిక్ సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్లు, ఓరల్ మందులను మార్కెట్లో విడుదల చేశాయి. నాట్కో ఫార్మా శుక్రవారమే విడుదల చేసిన సంగతి విదితమే. బ్రాండెడ్ మందులతో పోలిస్తే బాగా తక్కువ ధరకే ఈ జనరిక్ వెర్షన్లు అందుబాటులోకి వస్తుండటం, సామాన్యులకు ఊరట కలిగించే అంశమే. డాక్టర్ రెడ్డీస్ 'ఒబెడా' పేరుతో ఇంజెక్టబుల్ సెమాగ్లుటైడ్‌ను ప్రవేశపెట్టింది. 2, 4 ఎంజీ మోతాదుల్లో డిస్పోజబుల్ పెన్నుల రూపంలో ఈ మందును తీసుకొచ్చింది. వారానికి ఒకసారి మాత్రమే దీన్ని తీసుకోవాలి. ప్రతి పెన్ ద్వారా కనీసం 4 వారాలకు సరిపడా డోసులు అందుతాయని, నెలకు రూ.4,200 ఖర్చు అవుతుందని సంస్థ సీఈఓ ఎరెజ్ ఇజ్రాయెలీ తెలిపారు.

యూఎస్‌వీ సైతం డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ భాగస్వామ్యంతో యూసెమా బ్రాండ్ పేరుతో జనరిక్ సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్‌ను భారత్‌లో విడుదల చేసింది.

సన్ ఫార్మా నావెల్‌ట్రీట్, సెమాట్రినిటీ పేర్లతో ఇంజెక్షన్లను విడుదల చేసింది. నావెల్‌ట్రీట్‌ను ఊబకాయ చికిత్సకు ఉపయోగిస్తారు. దీనికి వారానికి రూ.900 - 2,000 వరకు ఖర్చవుతుంది. సెమాట్రినిటీని టైప్-2 మధుమేహ చికిత్సకు ఉపయోగిస్తారు. దీనికి వారానికి రూ.750-1,300 ఖర్చు అవుతుందని కంపెనీ తెలిపింది.

గ్లెన్‌మార్క్ ఫార్మా టైప్-2 మధుమేహం కోసం 'గ్లిపిక్' బ్రాండ్‌ను తీసుకొచ్చింది. వయల్స్ రూపంలో లభించే ఈ మందు కోసం వారానికి రూ.325 - 440 ఖర్చవుతుంది.

జైడస్ లైఫ్‌సైన్సెస్ సెమాగ్లిన్, మాషెమా, ఆల్టర్‌మెట్ పేర్లతో జనరిక్ వెర్షన్లను విడుదల చేసింది. నెలవారీ చికిత్సకు సగటున రూ.2,200 ఖర్చవుతుంది.

# సౌతాఫ్రికా విజయం.. రసపట్టులో టీ20 సిరీస్!






న్యూజిలాండ్, సౌతాఫ్రికాల మధ్య జరుగుతున్న టీ20 సిరీస్ రసవత్తరంగా మారింది. ఆదివారం వెల్లింగ్టన్ వేదికగ2ఆ జరిగిన నాలుగో టీ20లో దక్షిణాఫ్రికా 19 పరుగుల తేడాతో విజయాన్ని అందుకుంది. దీంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా 2-2తో రెండు జట్లు సమంగా నిలిచాయి. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. కొన్నర్ ఎస్తర్‌హూజిన్ (36 బంతుల్లో 57, 7 ఫోర్లు, 3 సిక్సర్లు) టాప్ స్కోరర్‌గా నిలవవగా, రుబిన్ హెర్మన్ (28 నాటౌట్), టోనీ డి జోర్జి (23) రాణించారు. కివీస్ బౌలర్లలో కైల్ జేమీసన్ 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 165 పరుగుల లక్ష్యంతో బ?రిలోకి దిగిన న్యూజిలాండ్ 18.5 ఓవర్లలో 145 పరుగులకు ఆలౌటైంది. టిమ్ రాబిన్‌సన్ (22 బంతుల్లో 32) టాప్ స్కోరర్‌గా నిలవగా, డేన్ క్లెవర్ (26) పర్వాలేదనిపించాడు. సౌతాఫ్రికా బౌలర్లలో గెరాల్డ్ కొయెట్జీ 3 వికెట్లు పడగొట్టగా, బార్త్‌మన్, సుబ్రెయన్, కేశవ్ మహరాజ్‌లు తలా రెండు వికెట్లు పడగొట్టారు. అర్ధసెంచరీతో మెరిసిన ఎస్తర్‌హుజిన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' గెలుచుకున్నాడు. మ్యాచ్‌లో టాస్ గెలిచిన సౌతాఫ్రికాకు ఆదిలోనే షాక్ తగిలింది. వియాన్ ముల్డర్ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత టోనీ డిజార్జి, ఎస్తర్ హుజిన్‌లు రెండో వికెట్‌కు 81 పరుగులు జోడించి సఫారీ ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. టోనీ ఔటైన తర్వాత క?ఈజులోకి వచ్చిన రుబిన్ హెర్మన్ ధాటిగా ఆడాడు. ఎస్తర్‌హుజిన్ పెవిలియన్ చేరిన తర్వాత ఇన్నింగ్స్ చివర్లో జాసన్ స్మిత్, డియాన్ ఫెరస్టర్‌లు బ్యాట్ ఝులిపించడంతో సౌతాఫ్రికా గౌరప్రదమైన స్కోరు సాధించింది. అనంతరం ఛేదనలో ఆది నుంచే తడబడిన న్యూజిలాండ్ ఏ దశలోనూ విజయం దిశగా సాగలేదు. ఇరుజట్ల మధ్య నిర్ణయాత్మక చివరి టీ20 బుధవారం జరగనుంది.

## నాలుగో టీ20లో సౌతాఫ్రికా చిత్తు.. సిరీస్ న్యూజిలాండ్ సొంతం



వెల్లింగ్టన్ వేదికగా దక్షిణాఫ్రికాతో మహిళలతో జరిగిన నాలుగో టీ20లో న్యూజిలాండ్ ఉమెన్స్ టీమ్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-1తో న్యూజిలాండ్ సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. ప్రోటీస్ ఆల్‌రౌండర్ అనేరీ డెర్క్సెన్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. కేవలం 32 బంతుల్లో 8 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 55 పరుగులు చేసింది. ఆమెతో పాటు లాస్ 30 పరుగులతో రాణించింది. న్యూజిలాండ్ బౌలర్లలో జెస్ కెర్ 3 వికెట్లతో అదరగొట్టింది. అనంతరం 160 పరుగుల లక్ష్యాన్ని కివీస్ జట్టు 18.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కివీస్ స్టార్ ఆల్‌రౌండర్ సోఫీ డివైన్ మరోసారి విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడింది. కేవలం 34 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 64 పరుగులు చేసింది. ఆమెతో పాటు అమీలియా కేర్ 31 పరుగులతో రాణించింది. సౌతాఫ్రికా బౌలర్లలో క్లో ట్రయాన్ 2 వికెట్లు తీసింది. ఇక ఇరు జట్ల మధ్య నామమాత్రపు ఐదో టీ20 క్రైస్ట్‌చర్చ్ వేదికగా మార్చి 25న జరగనుంది.

# స్పోర్ట్స్

## 250 స్కోర్ కొట్టినా.. సన్‌రైజర్స్ ఓడిపోతుంది'





ఐపీఎల్-2026 సీజన్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటుంది. గత సీజన్‌లో కనీసం ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిముఖం పట్టిన ఎస్ఆర్‌హెచ్.. ఈసారి మాత్రం ఛాంపియన్‌గా నిలవాలనే పట్టుదలతో ఉంది. ఇప్పటికే ఆరెం?జ్ ఆర్మీ తమ హోం గ్రౌండ్‌లో ప్రాక్టీస్‌ను మొదలు పెట్టింది. అయితే ఈ ఏడాది సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ దూరం కావడం ఎస్ఆర్‌హెచ్‌కు గట్టి ఎదురు దెబ్బ అనే చెప్పాలి. వెన్ను గాయంతో బాధపడుతున్న కమ్మిన్స్ సీజన్ మధ్యలో ఎస్ఆర్‌హెచ్ జట్టులో చేరే అవకాశముంది. దీంతో అప్పటివరకు సన్‌రైజర్స్ జట్టును స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ నడిపించనున్నాడు. మరోవైపు గత సీజన్‌లో దుమ్ములేపిన శ్రీలంక పేసర్ ఎషాన్ మలింగ అందుబాటుపై కూడా సందిగ్ధం నెలకొం?ది. అంతేకాకుండా వేలంలో కొన్న బౌలింగ్ ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ కూడా గాయం కారణంగా టోర్నీ నుంచి తప్పుకొన్నాడు. దీంతో ఈ ఏడాది సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్‌ను బౌలింగ్ కష్టాలు వెంటాడడం ఖాయం. ఎందుకంటే ప్రస్తుత ఎస్ఆర్‌హెచ్ జట్టులో హర్షల్ పటేల్, జయదేవ్ ఉనద్కట్ తప్ప చెప్పుకోదగ్గ ఫాస్ట్ బౌలర్ అంటూ లేరు. ఇదే విషయంపై భారత మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా కీలక వ్యాఖ్యలు చేశాడు. ఈ ఏడాది సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్‌కు బౌలింగ్ అతి పెద్ద సవాలుగా మారనుందని అతడు అభిప్రాయపడ్డాడు. "కమ్మిన్స్, మలింగ లేకపోవడంతో ఎస్ఆర్‌హెచ్ బౌలింగ్ విభాగం చాలా వీక్‌గా కన్పిస్తోంది. కచ్చితంగా సవాళ్లు ఎదురవుతాయి. బ్రైడన్ కార్స్ జట్టులో ఉన్నప్పటికి ఉపఖండ పిచ్‌లపై అతడికి అనుభవం లేదు. అలా అని కేవలం భారత బౌలర్లతో ఆడడం చాలా ప్రమాదకరం. జట్టులో అమిత్ కుమార్, ప్రఫుల్ హింజ్, సాకిబ్ హుస్సేన్, ఓంకర్ తర్మాలే, జీషన్ అన్సారీ, శివాంగ్ కుమార్ హర్ష్ దూబే వంటి యువ బౌలర్లు ఉన్నారు. హర్షల్ పటేల్, జయదేవ్ ఉనద్కట్‌కు మాత్రమే ఎక్కువ ఆడిన అనుభవం ఉంది. ఈ బలహీనమైన బౌలింగ్ లైనప్‌తో ఎస్ఆర్‌హెచ్ ఎలా మేనెజ్‌చేస్తోందో అర్థం కావడం లేదు. ఒకవేళ బ్యాటర్లు 250 పరుగులు చేసినా, బౌలర్లు ఆ టోటల్‌ను డిఫెండ్ చేసుకునేలా లేరు" అని చోప్రా తన యూట్యూబ్ ఛానల్‌లలో పేర్కొన్నాడు.

# 'పెద్ది' ఐటెం సాంగ్‌లో మృణాల్ ఠాకూర్.. రామ్ చరణ్‌తో స్పెషల్ డ్యాన్స్‌కు సిద్ధమా?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది'పై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఏప్రిల్ 30న విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మిగిలి ఉన్న కీలక అంశాల్లో ఒకటైన ఐటెం సాంగ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు బుచ్చిబాబు సన స్పెషల్ సాంగ్ కోసం సరైన హీరోయిన్ ఎంపికపై కొంతకాలంగా తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. మొదట ఈ పాటలో ముగ్గురు లేదా నలుగురు హీరోయిన్లను తీసుకోవాలనే ఆలోచన ఉన్నప్పటికీ, సమయం తక్కువగా ఉండటంతో ఆ ప్లాన్‌ను విరమించుకున్నట్లు సమాచారం. తాజాగా ఈ స్పెషల్ సాంగ్‌లో రామ్ చరణ్ సరసన నటించేందుకు మృణాల్ ఠాకూర్‌ని ఎంపిక చేసినట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వాస్తవానికి ఈ వార్త కొద్దిరోజుల క్రితమే వినిపించినా, అధికారికంగా ఎలాంటి క్లారిటీ లేదు. అయితే ఇటీవల మృణాల్ ఠాకూర్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు, ఆమె హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలియజేసే పోస్టులు ఈ వార్తలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. ఆమె 'పెద్ది' పాట షూట్ కోసమే నగరానికి వచ్చినట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. ఇక మృణాల్ ప్రస్తుతం అడివి శేష్‌తో కలిసి నటిస్తున్న 'డెకాయిట్' సినిమా ప్రమోషన్లతో కూడా బిజీగా ఉన్నారు. ఏప్రిల్ 10న విడుదల కానున్న ఈ చిత్రం కోసం ఆమె డేట్లను టీమ్ ప్రత్యేకంగా ప్లాన్ చేసింది. ఈ ప్రమోషన్ల మధ్యలో లభించే గ్యాప్‌లోనే 'పెద్ది' ఐటెం సాంగ్ షూట్ పూర్తి చేయాలని యూనిట్ భావిస్తోంది.వీశీజఊవం మరో ఆసక్తికర విషయం ఏమిటంటే, ఈ పాటలో మృణాల్ ఠాకూర్‌తో పాటు జాన్వీ కపూర్ కూడా కనిపించే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా దర్శకుడు బుచ్చిబాబు ఈ సినిమా నుంచి టీజర్ లేదా ట్రైలర్ రూపంలో స్పెషల్ అప్డేట్ ఇవ్వొచ్చని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఇదిలా ఉండగా, 'పెద్ది' సినిమా వాయిదా పడుతుందనే ప్రచారాలకు చిత్రబృందం ఇప్పటికే చెక్ పెట్టింది.



# అల్లు అర్జున్- అట్లీ సినిమాలో అనుష్క



ఐకాన్ స్టార్ అ?ల్లు అర్జున్- అట్లీ ప్రాజెక్ట్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరోయిన్ నటించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాతోనే ఆమె టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనుందని ప్రచారం జరుగుతుంది. పుష్ప-2 తర్వాత బాలీవుడ్‌లో అల్లు అర్జున్‌కు భారీ క్రేజ్ ఏర్పడింది. దీంతో తను నటించబోయే సినిమాల్లో హిందీ హీరోయిన్లనే ఎంపిక చేస్తున్నట్లు టాక్. ఇప్పటికే అట్లీ సినిమా కోసం దీపికా పదుకోణ్‌ను తీసుకున్నారు. లోకేశ్ కనగరాజ్ మూవీ కోసం శ్రద్ధా కపూర్ పేరు పరిశీలనలో ఉంది. ఇంతలోనే మరో క్రేజ్ హీరోయిన్ పేరు తెరపైకి రావడం విశేషం. అల్లు అర్జున్- అట్లీ మూవీ కోసం అనుష్క శర్మను తీసుకోనున్నట్లు బాలీవుడ్‌లో కథనాలు వస్తున్నాయి. దీనిపై ఇంకా అధికారిక ధృవీకరణ లేదు. కానీ, ఈ వార్త వైరల్ అవుతుంది. ఒకవేళ ఇది నిజమైతే, అనుష్క ఈ చిత్రంతో తెలుగులో అరంగేట్రం చేయనున్నారు. క్రికెటర్ కోహ్లీతో వివాహం తర్వాత అనుష్క కాస్త సినిమాలు తగ్గించిన విషయం తెలిసిందే. అయితే, అల్లు అర్జున్‌తో సినిమా కావడంతో ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా, సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. ఈ సైన్స్‌ఫిక్షన్ మూవీలో హీరో పాత్ర మూడు విభిన్న కోణాల్లో సాగుతుందని టాక్. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ, విజువల్ ఎఫెక్ట్స్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ చిత్రంలో మరో ఇద్దరు హీరోయిన్లకు అవకాశం ఉందని మొదటి నుంచి ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ దీపికా పదుకొణ్‌తో పాటు అనుష్క శర్మ ఎంట్రీ ఇస్తే ఇదో సంచలనంగా మారడం ఖాయం.

# పెళ్లి తర్వాత కెరీర్ ముగియదు.. ఫ్యాషన్ వీక్‌లో షోస్టాపర్‌గా మెరిసిన మిసెస్ యూనివర్స్ షెర్రీ!



అంతర్జాతీయ వేదికపై భారతీయ కీర్తి పతాకాన్ని ఎగురవేసిన మిసెస్ యూనివర్స్ 2025 షెర్రీ సింగ్, మరోసారి వార్తల్లో నిలిచింది. తాజాగా ముంబైలో జరిగిన 'లక్మే ఫ్యాషన్ వీక్ 2026' రెండవ రోజున ఆమె తన అద్భుతమైన ర్యాంప్ వాక్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. 35 ఏళ్ల వయసులో కూడా తనలోని అజేయమైన శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శిస్తూ, వివాహం మరియు వయసుపై సమాజంలో పాతుకుపోయిన మూస ధోరణులను ఆమె సవాలు చేశారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ పవన్ సచ్‌దేవా రూపొందించిన ప్రత్యేకమైన 'ఖాదీ డెనిమ్' దుస్తుల్లో షెర్రీ సింగ్ షోస్టాపర్‌గా మెరిశారు. ఒక ట్రెంచ్ కోట్, బాంబర్ జాకెట్, స్కర్ట్ మరియు క్రిస్ప్ షర్ట్‌తో కూడిన ఈ కాంబినేషన్ అటు సౌకర్యాన్ని, ఇటు ఫ్యాషన్‌ను అద్భుతంగా ప్రతిబింబించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ఫ్యాషన్ అనేది కేవలం అందంగా కనిపించడం మాత్రమే కాదు, అది నా భావాలను వ్యక్తీకరించే ఒక మాధ్యమం. ఇది నాకు ఒక ప్రేమ భాష వంటిది. మీ కథను మళ్ళీ రాసుకోవడానికి వయసుతో సంబంధం లేదు. కలలను నిజం చేసుకోవడానికి ఎప్పుడూ ఆలస్యం కాదు. మీరు చేయాల్సిందల్లా ఆ అడుగు వేసే ధైర్యం చేయడం మాత్రమే అని షెర్రీ చెప్పుకోచ్చింది. ఇక షెర్రీ సింగ్ ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకమైనది. గత ఏడాది ఫిలిప్పీన్స్‌లో జరిగిన మిసెస్ యూనివర్స్ పోటీల్లో 120కి పైగా దేశాల ప్రతినిధులను వెనక్కి నెట్టి, దాదాపు 48 ఏళ్ల తర్వాత ఈ కిరీటాన్ని గెలుచుకున్న మొదటి భారతీయురాలిగా ఆమె చరిత్ర సృష్టించారు.

# బర్త్‌డే పార్టీకీ లంగా ఓణితో వెళ్లలేం కదా.. మహిళల డ్రెస్సింగ్‌పై నిహారిక కామెంట్స్

మహిళల వస్త్రధారణ పై నిహారిక ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఎలాంది దుస్తులు ధరించాలనేది వారిష్టం కానీ, సమాజాన్ని కూడా దృష్టిలో ఉంచుకొని మెలగాలని ఆమె అన్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మహిళల వస్త్రధారణ గురించి మాట్లాడుతూ.. 'నా వరకు అయితే నాలుగు గోడల మధ్య ఉన్నప్పుడు ఇష్టం వచ్చిన దుస్తులు ధరించొచ్చు. కానీ బయటకు వచ్చిన తర్వాత మనం సొసైటీతో ఎన్నో రిలేషన్స్ పెట్టుకొని ఉంటాం, వాటికి అనుగుణంగానే వస్త్రధారణ ఉండాలి. నేను ఏదైనా ఒక పెళ్లికి వెళితే కచ్చితంగా చీర కట్టుకొనే వెళ్తాను. అలాగే నా ఫ్రెండ్ బర్త్‌డే పార్టీకి వెళితే లంగా ఓణి వేసుకొని వెళ్లలేను కదా? అలా వెళ్తే.. అందరూ కింది నుంచి పైవరకు అలా చూస్తారు(నవ్వుతూ..). మనం వెళ్లే సందర్భాన్ని బట్టి దుస్తులు ఉండాలి. టీనేజ్ లో ఉన్నప్పుడు మన పేరెంట్స్ ఇలాంటి డ్రెస్ వేసుకొద్దు.. అలా రెడీ కావాలని చెబుతుంటారు. అది మనకు కండీషన్లు పెట్టినట్లు కాదు..బయట సమాజం గురించి తెలియదు కాబట్టే వాళ్లు ప్రొటెక్ట్ చేస్తున్నారనీ అర్థం. నాక్కుడా నాన్న అలాంటి సలహా ఇచ్చేవారు. అమ్మ కూడా 'ఇది నీకు సెట్ అవ్వలేదు..అది వేసుకో బాగుంటుంది' అని చెప్పేది. అందులో తప్పేం లేదు. టీనేజ్ దాటిన తర్వాత కూడా అలాంటి కండీషన్లు పెట్టడం కరెక్ట్ కాదు. వాళ్లకు తెలుసు. ఏ డ్రెస్ వేసుకుంటే.. ఎలాంటి కామెంట్స్ చేస్తారో. మనం సమాజంలో తిరుగుతున్నాం కాబట్టి ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని దుస్తులు ధరించాలి' అని నిహారిక చెప్పుకొచ్చింది. నిహారిక కెరీర్ విషయానికొస్తే.. నటనకు కాస్త బ్రేక్ ఇచ్చి.. నిర్మాణ సంస్థపై ఫోకస్ చేసింది. తన బ్యానర్ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై వరుస సినిమాలు నిర్మించేందుకు రెడీ అవుతోంది. తాజాగా రాకాస అనే హర్రర్ కామెడీ చిత్రాన్ని నిర్మించింది.



# ఒకటి అలా.. మరొకటి ఇలా.. ఈసారి ఏమవుతుందో?



గతంలో పవన్ కల్యాణ్ వరస ఫ్లాప్ సినిమాలతో ఇబ్బంది పడుతున్నప్పుడు 'దబంగ్'ని రీమేక్ చేసి 'గబ్బర్ సింగ్' తీసిన దర్శకుడు హరీశ్ శంకర్ హిట్ కొట్టాడు. ఇది 2011లో జరిగింది. మూవీలో కంటెంట్‌తో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ ఉండేసరికి ప్రేక్షకులు ఆదరించారు. దాదాపు అదే టెంప్లేట్‌తో తీసిన 'ఉస్తాద్ భగత్ సింగ్' రీసెంట్‌గా థియేటర్లలోకి వచ్చింది. పవన్ అభిమానుల కోసం దీన్నే తీశానని హరీశ్ శంకర్ మొదటి నుంచి చెబుతూ వచ్చాడు. అందుకు తగ్గట్లే ఫ్యాన్స్‌కి తప్పితే సగటు ఆడియెన్స్‌కి నచ్చలేదు. బుకింగ్సే అందుకు నిదర్శనం.

ఇప్పుడు పవన్‌తో మరో సినిమా తీస్తానని హరీశ్ శంకర్ అంటున్నాడు. ఈసారి స్టోరీ కొత్తగా ఉంటుందని, అందరికీ నచ్చేలా తీస్తానని అంటున్నాడు. అయితే ఈ దర్శకుడు మూవీ చేస్తానని అనడం బాగానే ఉంది గానీ పవన్ ఒప్పుకొన్నాడా లేదా అనేది మాత్రం చెప్పలేదు. ప్రస్తుతం పవన్ చేతిలో సురేందర్ రెడ్డి మూవీ, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో ఒప్పుకొన్న ప్రాజెక్ట్స్ ఉన్నాయి. వీటి తర్వాత మూవీస్ చేస్తాడా అనేది సందేహమే. హరీశ్ శంకర్ ట్రాక్ రికార్డ్ చూస్తే.. అప్పుడెప్పుడో వచ్చిన 'గబ్బర్ సింగ్' హిట్ అయింది. తర్వాత చేసిన వాటిలో దువ్వాడ జగన్నాథం, సుబ్రమణ్యం ఫర్ సేల్ ఉన్నంతలో ఆకట్టుకున్నాయి. గద్దలకొండ గణేశ్, మిస్టర్ బచ్చన్ లాంటి రీమేక్స్ అయితే బాక్సాఫీస్ దగ్గర ఏ మాత్రం మెప్పించలేకపోయాయి. ఇప్పుడు తీసిన 'ఉస్తాద్..' ప్రకటించి, పూర్తి చేసి రిలీజ్ చేయడానికే ఐదేళ్లు పట్టేసింది. ఇప్పుడు మరో సినిమా అంటే అయ్యే పనేనా అని మాట్లాడుకుంటున్నారు. ఒకవేళ పవన్ ఒప్పుకొన్న ప్రొడ్యూసర్ ఎవరనేది చూడాలి?

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,